ప్రకారేణ ఏనం ఆత్మానం విదిత్వా త్వం న అనుశోచితుమ్ అర్హసి హంతా అహమ్ ఏషాం మయా ఏతే హన్యంతే ఇతి।। 25

ప్రకారముగా ఈ ఆత్మను తెలియుము. నేను వీరిని సంహరించువాడను, వీరు నాచే సంహరించబడుచున్నారు, అంటూ శోకించుట నీకు తగదు.

అవతారిక : ఆత్మనః అనిత్యత్వమ్ అభ్యుపగమ్య ఇదమ్ ఉచ్యతే ---

ఆత్మ అనిత్యమని స్వీకరించి భగవానుడీ క్రింది మాటను చెప్పుచున్నాడు ---

అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్ ।
తథాపి త్వం మహాబాహో నైవం శోచితుమర్హసి।। 26

గొప్ప బాహువులు (భుజబలము) గల ఓ అర్జునా! ఒకచో ఈ ఆత్మను నీవు ఎల్లవేళలా పుట్టేదానినిగా, ఎల్లవేళలా మరణించేదానినిగా తలచినచో, అయినప్పటికీ నీవు ఈ విధముగా శోకించుటకు తగవు.

అథ చ ఇతి అభ్యుపగమార్థః। **ఏనం** ప్రకృతమ్ ఆత్మానం **నిత్యజాతం** లోకప్రసిద్ధ్యా ప్రత్యనేకశరీరోత్పత్తిం జాతో జాతః ఇతి మన్యసే। తథా ప్రతితద్వినాశం **నిత్యం వా మన్యసే మృతం** మృతో మృతః ఇతి। **తథాపి** తథాభావిని అపి ఆత్మని **త్వం మహాబాహో ఏవం న శోచితమర్హసి।** జన్మవతో నాశో నాశవతో జన్మ చ ఇతి ఏతౌ అవశ్యంభావినౌ ఇతి।। 26

అథ చ అంటే ఎదుటివాడి వాదమును అంగీకరించుట, అంటే ఆత్మ అనిత్యమని స్వీకరించే పక్షములో అని యర్థము. మనం చర్చిస్తున్న ఈ ఆత్మను నీవు సర్వదా పుట్టుదానినిగా, అంటే లోకములో ప్రసిద్ధిచే అనేకములైన శరీరముల పుట్టుకను ఉద్దేశించి పుట్టినాడు, పుట్టినాడు అని తలచే పక్షములో --. అదే విధముగా ఆ శరీరముల వినాశమునుద్దేశించి, మరణించినాడు, మరణించినాడు అనే లోకప్రసిద్ధిచే ఆత్మను సర్వదా మరణించేదానినిగా నీవు తలచే పక్షములో --. అయినప్పటికీ, ఆత్మ ఆ విధముగా పుట్టి నశించేదే అయినా, గొప్ప బాహువులు (భుజబలము) గల ఓ అర్జునా! నీవీ విధముగా శోకించుటకు తగవు. ఎందుకంటే, పుట్టుక గలదానికి నాశము, నాశము గలదానికి పుట్టుక తప్పనిసరిగా కలుగుచుండును.

అవతారిక : తథా చ సతి ---

అది (పుట్టినది గిట్టుట, గిట్టినది పుట్టుట తప్పనిసరి) యట్లుండగా ---

జాతస్య హి ధ్రువో మృత్యుర్ధ్రువం జన్మ మృతస్య చ ।
తస్మాదపరిహార్యేఽర్థే న త్వం శోచితుమర్హసి ।। 27

ఏలయనగా, పుట్టినవానికి మరణము తప్పదు. మరణించినవానికి కూడ పుట్టుక తప్పదు. కావున, తప్పింప శక్యము కాని ఈ (జన్మమృత్యువుల) విషయమునందు నీవు శోకించుటకు తగవు.

జాతస్య హి లబ్ధజన్మనో **ధ్రువః** అవ్యభిచారీ **మృత్యుః** మరణం **ధ్రువం జన్మ మృతస్య చ। తస్మాత్** అపరిహార్యః అయం జన్మమరణలక్షణః అర్థః, తస్మిన్ **అపరిహార్యే అర్థే న త్వం శోచితుమర్హసి।।27**

ఏలయనగా, జన్మను పొందినవానికి మరణము ధ్రువము, అంటే ఒకసారి ఉండి ఇంకోసారి లేనిది కాదు, అంటే నిశ్చితము. మరణించినవానికి పుట్టుక కూడా నిశ్చితమే. కావున జన్మమరణములనే ఈ విషయము తప్పింప శక్యము కానిది. దాని విషయమునందు నీవు శోకించుటకు తగవు.

అవతారిక : కార్యకరణ సంఘాతాత్మకాని అపి భూతాని ఉద్దిశ్య శోకో న యుక్తః కర్తుమ్। యతః ---

దేహము-ఇంద్రియముల సముదాయములైన ప్రాణులనుద్దేశించి కూడా శోకించుట తగదు. ఏలయనగా ---

అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత ।
అవ్యక్తనిధనాన్యేవ తత్ర కా పరిదేవనా ।। 28

భరతవంశీయుడవగు ఓ అర్జునా! ప్రాణులు జన్మకు ముందు ఏదై ఉంటివో తెలియదు. వాటి మధ్యభాగము (ఈ జన్మ) కనబడుచున్నది. మరణము తరువాత అవి యేమగునో తెలియనే తెలియదు. వాటి విషయమై శోకించుట, రోదించుట యెట్టిది?

అవ్యక్తాదీని అవ్యక్తమ్ అదర్శనమ్ అనుపలబ్ధిః ఆదిః యేషాం భూతానాం పుత్రమిత్రాదికార్యకరణసంఘాతాత్మకానాం తాని అవ్యక్తాదీని **భూతాని** ప్రాగ్ ఉత్పత్తేః। ఉత్పన్నాని చ ప్రాఙ్ మరణాత్ **వ్యక్తమధ్యాని**। **అవ్యక్తనిధనాని ఏవ** పునః అవ్యక్తమ్ అదర్శనం నిధనం మరణం యేషాం తాని అవ్యక్తనిధనాని। మరణాద్ ఊర్ధ్వమ్ అపి అవ్యక్తతామ్ ఏవ ప్రతిపద్యంతే ఇతి అర్థః। తథా చ ఉక్తమ్ - అదర్శనాదాపతితః పునశ్చాదర్శనం గతః। నాసౌ తవ న తస్య త్వం వృథా కా పరిదేవనా।। (మహాభారతము, స్త్రీపర్వము, 2-13) ఇతి। **తత్ర కా పరిదేవనా** కో వా ప్రలాపః అదృష్టదృష్టప్రణష్టభ్రాంతి భూతేషు భూతేషు ఇతి అర్థః।। 28

ప్రాణులు పుత్రుడు, మిత్రుడు, భార్య మొదలగు పేర్లతో దేహము-ఇంద్రియముల సముదాయములై ఉన్నవి. కాని, ఆ ప్రాణులయొక్క ఆది, అంటే పుట్టుటకు ముందు వాటి స్థితి ఏదియో, తెలియుట లేదు. అవి పుట్టిన తరువాత మరణించడానికి ముందు, అంటే వాటి మధ్యస్థితి తెలుస్తోంది. మరల మరణించిన పిదప వాటి స్థితి యేదియో తెలియుట లేదు. అంటే, ప్రాణులు అవ్యక్తంనుండి వచ్చి మరణించిన పిదప మరల అవ్యక్తంలోకే వెళ్లిపోతాయి అని అర్థము. ఆ విషయమునే మహాభారతము చెప్తోంది -- ప్రాణి కనబడని స్థితినుండి వచ్చి మరల కనబడని స్థితికే వెళ్లిపోతోంది. ఈ ప్రాణి నీది కాదు, నీవు ఈ ప్రాణికి చెందినవాడవు కావు. ఒక ప్రాణి గురించి (మరణించినప్పుడు) వ్యర్థముగా గుండె బాదుకొనుట యేల? అని. ప్రాణులు ముందు కనబడవు, పుట్టిన తరువాత కనబడుతూ ఉంటాయి, మరల కనబడకుండా పోతాయి. ఈ జననమరణచక్రము మన భ్రాంతి. అట్టి ప్రాణుల విషయములో వల వల యేడ్చుట, ఆ ప్రాణుల గురించి పలవరించుట యెట్టిది? (వ్యర్థము).

అవతారిక : దుర్విజ్ఞేయః అయం ప్రకృతః ఆత్మా। కిం త్వామ్ ఏవ ఏకమ్ ఉపాలభే సాధారణే భ్రాంతినిమిత్తే। కథం దుర్విజ్ఞేయః అయమ్ ఆత్మా? ఇతి ఆహ ---

మనం చర్చిస్తున్న ఈ ఆత్మను గురించి తెలియుట చాల కష్టము. భ్రాంతికి కారణమైన అజ్ఞానము సకలజనులయందు ఉండగా నేను కేవలము నిన్ను ఒక్కని మాత్రమే తప్పు పడుతున్నానా? (లేదు). ఆత్మను గురించి తెలియుట ఏ విధంగా చాలా కష్టము? అన్నచో భగవానుడు చెప్తున్నాడు ---

ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేనమాశ్చర్యవద్వదతి తథైవ చాన్యః ।
ఆశ్చర్యవచ్చైనమన్యశ్శృణోతి శ్రుత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్ ।। 29

ఒకడు ఈ ఆత్మను అచ్చెరువు గొలిపే వస్తువా యన్నట్లు చూచు (భావించు) చున్నాడు. మరియొకడీ ఆత్మను అచ్చెరువు గొలిపే వస్తువా యన్నట్లు వర్ణిస్తున్నాడు. ఇంకొకడు ఈ ఆత్మను గురించి అచ్చెరువును గొలిపే వస్తువా యన్నట్లు వింటున్నాడు. ఒకానొకడు ఈ ఆత్మను గురించి విని కూడా సుతరాము తెలియకున్నాడు.

ఆశ్చర్యవత్, ఆశ్చర్యమ్ అదృష్టపూర్వమ్ అద్భుతమ్ అకస్మాద్ దృశ్యమానమ్। తేన తుల్యం **ఆశ్చర్యవద్** ఆశ్చర్యమ్ ఇవ **ఏనం** ఆత్మానం **పశ్యతి కశ్చిత్। ఆశ్చర్యవద్ ఏనం వదతి తథా ఏవ చ అన్యః। ఆశ్చర్యవత్ చ ఏనమ్ అన్యః**

ఇదివరలో చూడబడని అద్భుతము అకస్మాత్తుగా కనబడితే అది ఆశ్చర్యమనబడును. అట్టి ఆశ్చర్యముతో సమానమైనది ఆశ్చర్యవత్, ఆశ్చర్యము వంటిది. ఒకడు ఈ ఆత్మను ఆశ్చర్యమును వలె తెలియుచున్నాడు (సాక్షాత్కరించుకొనుచున్నాడు). అదే విధంగా, మరియొకడు ఈ ఆత్మను గురించి ఆశ్చర్యమైనదానినిగా చెప్పును. ఇంకొకడు దీనిని అద్భుతమైన

శృణోతి। శ్రుత్వా దృష్ట్వా ఉక్త్వా అపి ఏనం వేద న చ ఏవ కశ్చిత్। అథవా యః అయమ్ ఆత్మానం పశ్యతి సః ఆశ్చర్యతుల్యః। యో వదతి యః చ శృణోతి, సః అనేకసహస్రేషు కశ్చిద్ ఏవ భవతి। అతో దుర్బోధః ఆత్మా ఇతి అభిప్రాయః।। 29

దానిని గురించి వలె వినును. విని, (బౌద్ధికముగా) తెలుసుకొని, వర్ణించి కూడా ఎవడైననూ ఈ ఆత్మను తెలియుట లేదు. ఈ శ్లోకమును ఇంకోలా వ్యాఖ్యానించవచ్చును. ఎవడైతే ఈ ఆత్మను సాక్షాత్కరించుకున్నాడో అట్టివాడు అద్భుతముతో సమానము. ఎవడైతే ఈ ఆత్మను వర్ణిస్తున్నాడో, ఎవడు వింటున్నాడో, అట్టి వాడు (అద్భుతము) అనేక వేల మందిలో ఒకడు మాత్రమే ఉండును. కాబట్టి ఆత్మను తెలియుట చాల కష్టము అని అభిప్రాయము.

అవతారిక : అథ ఇదానీం ప్రకరణార్థమ్ ఉపసంహరన్ బ్రూతే ---

(ఆత్మను తెలియుట చాల కష్టము అని చెప్పిన) తరువాత ఇప్పుడు శ్రీకృష్ణుడు ప్రకరణముయొక్క (శోకము వ్యర్థము అనే) విషయవస్తువును ఉపసంహారం చేస్తూ చెప్తున్నాడు --

దేహీ నిత్యమవధ్యోఽయం దేహే సర్వస్య భారత ।
తస్మాత్సర్వాణి భూతాని న త్వం శోచితుమర్హసి ।। 30

భరతవంశీయుడవగు ఓ అర్జునా! సకలప్రాణుల దేహమునందు దేహము గల ఈ ఆత్మ ఏ కాలమునందైననూ వధించ శక్యము కానిది. కావున, సకలప్రాణుల గురించి నీవు శోకించుటకు తగవు.

దేహీ శరీరీ **నిత్యం** సర్వదా సర్వావస్థాసు **అవధ్యో** నిరవయవత్వాత్ నిత్యత్వాత్ చ అత్ర అవధ్యః **అయం దేహే** శరీరే సర్వస్య సర్వగతత్వాత్ స్థావరాదిషు స్థితః అపి। సర్వస్య ప్రాణిజాతస్య దేహే వధ్యమానే అపి అయం దేహీ న వధ్యో యస్మాత్ **తస్మాద్** భీష్మాదీని **సర్వాణి భూతాని** ఉద్దిశ్య **న త్వం శోచితుమ్ అర్హసి**।।

ఆత్మకు అవయవములు లేవు. ఆత్మ నిత్యము (కాలమునకు అతీతము). ఆత్మ సర్వవ్యాపకము. కావున, దేహము గల ఆత్మ సర్వకాలములయందు అవస్థలన్నింటియందు సకలప్రాణుల దేహమునందు -- చెట్టు చేమల మొదలగువాటియందు కూడా -- ఉన్నప్పటికీ వధించబడేది కాదు. సకలప్రాణిసముదాయము యొక్క దేహము వధించబడుచున్ననూ, దేహము గల ఆత్మ వధించబడదు. కావుననే భీష్ముడు, ద్రోణుడు మొదలగు సకల ప్రాణులనుద్దేశించి (ఏ ప్రాణి గురించియైనా) నీవు శోకింప దగవు.

అవతారిక : ఇహ పరమార్థతత్త్వాపేక్షాయాం శోకో మోహో వా న సంభవతి ఇతి ఉక్తమ్। న కేవలం పరమార్థతత్త్వాపేక్షాయామ్ ఏవ। కింతు --

పరమార్థమగు తత్త్వము (ఆత్మ) యొక్క దృష్టికోణంలో చూస్తే శోకమోహములకు తావు లేదని ఈ (పై) శ్లోకంలో చెప్పడమైనది. కేవలము పరమార్థమైన ఆత్మతత్త్వముయొక్క అపేక్షయందు మాత్రమే (శోకమోహములు సంభవము కావని) కాదు. కానైతే ---

స్వధర్మోపపత్తి - (31 to 37) (43)

స్వధర్మమపి చావేక్ష్య న వికంపితుమర్హసి ।
ధర్మ్యాద్ధి యుద్ధాచ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య న విద్యతే ।। 31

స్వధర్మమునైననూ చూచి (పరిగణనలోనికి తీసుకొని) నీవు వణికిపోవుట (కర్తవ్యమునుండి జారిపోవుట) తగదు. ఎందుకంటే, క్షత్రియునకు ధర్మము తప్పని యుద్ధము కంటె హితకరము మరియొకటి లేదు.

స్వధర్మమ్ అపి, స్వో ధర్మః క్షత్రియస్య యుద్ధమ్, **తమ్ అపి అవేక్ష్య త్వం న వికంపితుం** ప్రచలితుం **న అర్హసి** స్వాభావికాద్ ధర్మాద్ ఆత్మస్వాభావ్యాద్ ఇతి అభిప్రాయః। తత్ చ యుద్ధం పృథివీజయద్వారేణ ధర్మార్థం ప్రజారక్షణార్థం చ

క్షత్రియునకు యుద్ధము స్వధర్మము (తాను తప్పక చేయదగినది). ఆ సత్యమును కూడ చూచి (పరిశీలించి) నీవు విచలితుడవగుటకు తగవు. క్షత్రియుడైన తనకు తన స్వభావమునకు తగియున్న కర్తవ్యమైన యుద్ధమునుండి విచలితుడవగుట తగదని అభిప్రాయము. పైగా, ఆ యుద్ధము ధర్మము కొరకు మరియు ప్రజలను రక్షించుట కొరకు గనుక

ఇతి ధర్మాద్ అనపేతం పరం ధర్మ్యమ్। తస్మాత్ ధర్మ్యాద్ యుద్ధాత్ శ్రేయః అన్యత్ క్షత్రియస్య న విద్యతే హి యస్మాత్।। 31

అవతారిక : కుతః చ తద్ యుద్ధం కర్తవ్యమ్ ఇతి ఉచ్యతే ---

ధర్మ్యము, అంటే ధర్మమునుండి తొలగిపోనిది. స్వధర్మమును విడిచిపెట్టవద్దనుటకు కారణమేమనగా, అట్టి ధర్మబద్ధమైన యుద్ధము కంటె హితకరము మరియొకటి క్షత్రియునకు ఉండదు.

ఆ యుద్ధము కర్తవ్యము అనుటకు ఇంకా ఏమైనా కారణమున్నదా? అన్నచో, చెప్పబడుచున్నది ---

యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వారమపావృతమ్ ।
సుఖినః క్షత్రియాః పార్థ లభంతే యుద్ధమీదృశమ్।। 32

ఓ కుంతీపుత్రా! కోరుకోకుండానే వచ్చిన ఇటువంటి యుద్ధము తెరుచుకున్న స్వర్గద్వారము. సుఖవంతులగు క్షత్రియులు ఇట్టి యుద్ధము పొందెదరు.

యదృచ్ఛయా చ అప్రార్థితయా ఉపపన్నం ఆగతం స్వర్గద్వారమ్ అపావృతం ఉద్ఘాటితం యే తద్ ఈదృశం యుద్ధం లభంతే క్షత్రియాః హే పార్థ కిం న సుఖినః తే? 32

అవతారిక : ఏవం కర్తవ్యతాప్రాప్తమ్ అపి--

కోరుకోకుండా వచ్చిన యుద్ధము తెరుచుకున్న స్వర్గద్వారము. ఎవరైతే ఆ ఇటువంటి యుద్ధమును పొందెదరో ఆ క్షత్రియులు, ఓ కుంతీపుత్రా! సుఖవంతులు కారా? (సుఖవంతులే).

ఈ విధముగా యుద్ధము కర్తవ్యముగా సంప్రాప్తమైనను ---

అథ చేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి ।
తతస్స్వధర్మం కీర్తిం చ హిత్వా పాపమవాప్స్యసి ।। 33

ఇప్పుడు నీవు ఈ ధర్మబద్ధమైన యుద్ధమును చేయకున్నచో, దాని వలన స్వధర్మమును, కీర్తిని కూడా విడనాడి పాపమును పొందగలవు.

అథ చేత్ త్వమ్ ఇమం ధర్మ్యం ధర్మాద్ అనపేతం సంగ్రామం యుద్ధం న కరిష్యసి చేత్ తతః తదకరణాత్ స్వధర్మం కీర్తిం చ మహాదేవాదిసమాగమనిమిత్తం హిత్వా కేవలం పాపమ్ అవాప్స్యసి।। 33

అవతారిక : న కేవలం స్వధర్మకీర్తిపరిత్యాగః ---

ఇప్పుడు నీవు ధర్మమునుండి తొలగిపోని (ధర్మబద్ధమైన) ఈ యుద్ధమును చేయకున్నచో, ఆ విధముగా చేయకుండుట వలన స్వధర్మమును కోల్పోయెదవు. మహాదేవుడు, ఇంద్రుడు మొదలగువారిని కలుసుకొనుట వలన కలిగిన కీర్తిని కూడా పోగొట్టుకొని కేవలము పాపమును మాత్రమే పొందగలవు.

కేవలము స్వధర్మమును, కీర్తిని విడనాడుటయే కాదు ---

అకీర్తిం చాపి భూతాని కథయిష్యంతి తేఽవ్యయామ్ ।
సంభావితస్య చాకీర్తిర్మరణాదతిరిచ్యతే ।। 34

ఇంతేగాక, జనులు శాశ్వతమైన నీ అపకీర్తిని చెప్పుకొనగలరు. పైగా, మంచి పేరు గలవానికి అపకీర్తి మరణముకంటె అతిశయించును (అధికమగు దుఃఖమునిచ్చును).

అకీర్తిం చ అపి భూతాని కథయిష్యంతి తే తవ అవ్యయాం దీర్ఘకాలామ్। ధర్మాత్మా శూరః ఇత్యేవమాదిభిః గుణైః సంభావితస్య చ అకీర్తిః మరణాద్ అతిరిచ్యతే। సంభావితస్య చ అకీర్తేః వరం మరణమ్ ఇతి అర్థః।।

అవతారిక : కిం చ ---

జనులు దీర్ఘకాలము కొనసాగే నీ అపకీర్తిని గురించి చెప్పుకొనగలవు. ధర్మాత్ముడు, శూరుడు, ధీరుడు మొదలైన ఇల్లాంటి గుణములచే ప్రతిష్ఠను పొందినవానికి అపకీర్తి మరణము కంటె అతిశయించును (అతిశయించిన దుఃఖమునిచ్చును). ప్రతిష్ఠ గలవానికి అపకీర్తికంటె మరణమే మేలని అర్థము.

ఇంతే గాక ---

భయాద్రణాదుపరతం మంస్యంతే త్వాం మహారథాః।
యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్ ।। 35

గొప్ప రథికులు నీ గురించి భయము వలన యుద్ధమునుండి వెనుకకు తగ్గినవానిగా తలపోయగలరు. పైగా, ఎవరైతే నిన్ను గొప్పవానిగా మన్నించిరో, మన్ననలను పొందిన నీవు వారికి నీవు లోకువ కాగలవు. 35

భయాత్ కర్ణాదిభ్యో రణాద్ యుద్ధాద్ ఉపరతం నివృత్తం మంస్యంతే చింతయిష్యంతి న కృపయా ఇతి త్వాం మహారథాః దుర్యోధనప్రభృతయః। **యేషాం చ త్వం** దుర్యోధనాదీనాం **బహుమతో** బహుభిః గుణైః యుక్తః ఇతి ఏవం బహుమతో భూత్వా పునః **యాస్యసి లాఘవం** లఘుభావమ్।। **అవతారిక : కిం చ ---**

కర్ణుడు, భీష్ముడు మొదలగువారి వలని భయము వలన యుద్ధమునుండి వెనుదిరిగినవాడవే గాని దయతో కాదు అని దుర్యోధనుడు, కర్ణుడు మొదలైన గొప్ప రథికులు నీ గురించి తలపోయగలరు. నీవు అనేకములైన గుణములతో కూడిన వాడవని దుర్యోధనుడు, కర్ణుడు మొదలగువారి మన్ననలను పొందితివి. అట్టి నీవు దానికి భిన్నముగా వారికి లోకువ కాగలవు. 35

ఇంతే గాక ---

అవాచ్యవాదాంశ్చ బహూన్ వదిష్యంతి తవాహితాః ।
నిందంతస్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్।। 36

ఇంతేగాక, నీ శత్రువులు నీ సమర్థతను (నీవు అసమర్థుడవని) నిందిస్తున్నవారై, అనేకములైన పలుకరాని పలుకులను పలికెదరు. అంతకంటె పెద్ద దుఃఖము యేమి ఉండును?

అవాచ్యవాదాన్ అవక్తవ్యవాదాన్ **చ బహూన్** అనేకప్రకారాన్ **వదిష్యంతి తవ అహితాః** శత్రవో **నిందంతః** కుత్సయంతః **తవ** త్వదీయం **సామర్థ్యం** నివాతకవచాది యుద్ధనిమిత్తమ్। **తస్మాత్ తతో** నిందా ప్రాప్తేః **దుఃఖాద్ దుఃఖతరం ను కిమ్? తతః** కష్టతరం దుఃఖం న అస్తి ఇతి అర్థః।। 36

నీ శత్రువులు అనేకప్రకారములైన పలుక యోగ్యము కాని పలుకులను కూడ పలుకగలరు. నివాతకవచులు మొదలగువారితోడి యుద్ధము, ఖాండవదహనము మొదలగువాటియందు ప్రదర్శించబడిన నీ సమర్థతను కూడ నీ శత్రువులు నిందించెదరు. కావున, అట్టి నిందను పొందుట వలన కలిగే దుఃఖము కంటె పెద్ద దుఃఖము యేమి ఉండును? దానికంటె ఎక్కువ కష్టమునిచ్చే దుఃఖము లేదని యర్థము.

అవతారిక : యుద్ధే పునః క్రియమాణే కర్ణాదిభిః ---

దీనికి భిన్నముగా కర్ణుడు, దుర్యోధనుడు మొదలగువారితో యుద్ధమును చేస్తే ---

హతో వా ప్రాప్స్యసి స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్।
తస్మాదుత్తిష్ఠ కౌంతేయ యుద్ధాయ కృతనిశ్చయః ।। 37

ఒకచో సంహరించబడినవాడవై స్వర్గమును పొందగలవు. లేదా, భూమిని అనుభవించగలవు. ఓ కుంతీపుత్రా! కావున, యుద్ధము కొరకు చేయబడిన నిశ్చయము గలవాడవై లేచి నిలబడుము.

హతో వా ప్రాప్స్యసి స్వర్గం హతః సన్ స్వర్గం ప్రాప్స్యసి। **జిత్వా వా** కర్ణాదీన్ శూరాన్ **భోక్ష్యసే మహీమ్।** ఉభయథా అపి తవ లాభ ఏవ ఇతి అభిప్రాయః। యతః ఏవం **తస్మాద్ ఉత్తిష్ఠ కౌంతేయ యుద్ధాయ కృతనిశ్చయో** జేష్యామి శత్రూన్ మరిష్యామి వా ఇతి నిశ్చయం కృత్వా ఇతి అర్థః।। 37

ఒకచో సంహరించబడినవాడవై స్వర్గమును పొందగలవు. లేదా కర్ణుడు, దుర్యోధనుడు మొదలగు శూరులను జయించి భూమిని అనుభవించగలవు. రెండు విధములుగా కూడా నీకు లాభమేనని అభిప్రాయము. ఈ విధముగా రెండు విధములుగా లాభమే గనుక, యుద్ధము కొరకు చేయబడిన నిశ్చయము గలవాడవై లేచి నిలబడుము. శత్రువులను జయించెదను, లేదా మరణించెదను అని నిశ్చయము చేసుకున్నవాడవై అని అర్థము.

అవతారిక : తత్ర యుద్ధం స్వధర్మః ఇతి ఏవం యుధ్యమానస్య ఉపదేశమ్ ఇమం శృణు ---

స్వధర్మము కర్తవ్యమై యుండగా, యుద్ధము స్వధర్మము అనే ఈ సత్యమును గుర్తించి యుద్ధము చేయుచున్నవానికి (చేసే) ఈ ఉపదేశమును వినుము ---

సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ ।
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి ।। 38

సుఖదుఃఖములను, లాభనష్టములను, జయాపజయములను సమముగా చేసి (రాగద్వేషములను చేయక), తరువాత యుద్ధము కొరకు నడుము బిగించుము. ఈ విధముగా చేసినచో నీవు పాపమును పొందబోవు.

సుఖదుఃఖే సమే తుల్యే కృత్వా రాగద్వేషౌ అకృత్వా ఇతి ఏతత్। తథా **లాభాలాభౌ జయాజయౌ** చ సమౌ కృత్వా **తతో యుద్ధాయ యుజ్యస్వ** ఘటస్వ। న ఏవం యుద్ధం కుర్వన్ **పాపమ్ అవాప్స్యసి** ఇతి ఏషః ఉపదేశః ప్రాసంగికః।। 38

సుఖదుఃఖములను సమానముగా చేసి, అంటే రాగద్వేషములను చేయకుండా అని అర్థము. అదే విధముగా లాభనష్టములను, జయాపజయములను కూడ సమములుగా చేసి, తరువాత యుద్ధము కొరకు ఉద్యమించుము. ఈ విధముగా యుద్ధమును చేయువాడవై పాపమును పొందబోవు, అనే ఈ ఉపదేశము ప్రసంగమును బట్టి చేసినది మాత్రమే (అంటే, ఈ ఉపదేశమును బట్టి జ్ఞానకర్మసముచ్చయము సిద్ధించదు).

అవతారిక : శోకమోహాపనయనాయ లౌకికో న్యాయః, స్వధర్మమపి చావేక్ష్య

తన ధర్మమును కూడ పరిగణించి అని మొదలయ్యే శ్లోకములతో భగవానుడు శోకమోహములను పోగొట్టుటకై లోకప్రసిద్ధమైన యుక్తి (స్వధర్మమును చేస్తే స్వర్గము లభించుట ఇత్యాది) ని చెప్పినాడే గాని, ఇదే శాస్త్రతాత్పర్యమని కాదు. ఈ గీతాశాస్త్రమునందైతే పరమార్థమైన ఆత్మయొక్క జ్ఞానము ప్రకృతము (చర్చనీయాంశము). అది ఇదివరకే (11 నుండి 30 వరకు) చెప్పబడినది. దానిని ఏషా తేఽభిహితా అనే ఈ క్రింది శ్లోకముతో భగవానుడు ఉపసంహారం చేస్తున్నాడు. గీతాశాస్త్రమునకు విషయమైన కర్మజ్ఞాననిష్ఠల వివేకము (తేడాను తెలుసుకొనుట) ఈ ఉపసంహారమునకు ప్రయోజనము.

(31) ఇత్యాద్యైః శ్లోకైః ఉక్తో న తు తాత్పర్యేణ। పరమార్థదర్శనం తు ఇహ ప్రకృతమ్। తత్ చ ఉక్తమ్ ఉపసంహరతి, ఏషా తేఽభిహితా ఇతి శాస్త్రవిషయవిభాగప్రదర్శనాయ।।

ఇహ హి దర్శితే పునః శాస్త్రవిషయవిభాగః ఉపరిష్టాత్, జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్ (3-3) ఇతి నిష్ఠాద్వయవిషయం శాస్త్రం సుఖం ప్రవర్తిష్యతే, శ్రోతారః చ విషయవిభాగేన సుఖం గ్రహీష్యంతి ఇతి అతః ఆహ ---

ఎందుకంటే, గీతాశాస్త్రమునకు విషయము ఈ (కర్మజ్ఞానయోగముల) విభాగము. దానిని ఇక్కడ నిరూపించినట్లైతే, జ్ఞానయోగేన -- అనే శ్లోకంలో చెప్పబోయే ఈ రెండు నిష్ఠలు విషయముగా గల ఉపదేశము సుఖంగా ప్రవర్తిల్లుతుంది. వినేవాళ్లు కూడా విషయ వస్తువుయొక్క విభాగమును తేలికగా గ్రహించగల్గుతారు. ఇందువలననే భగవానుడిట్లు చెప్తున్నాడు ---

ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శృణు ।
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబంధం ప్రహాస్యసి ।। 39

పరమార్థవస్తువివేకమన్నే విషయమునందు ఈ జ్ఞానమును నేను నీకు చెప్పితిని. ఇప్పుడు ఈ కర్మయోగమనే విషయమునందలి జ్ఞానమును వినుము. ఓ కుంతీపుత్రా! ఈ జ్ఞానము (సమబుద్ధి) తో కూడినవాడవై నీవు కర్మల బంధమును తొలగించుకొనగలవు.

వ్యవసాయాత్మికా బుద్ధిరేకేహ కురునందన ।
బహుశాఖా హ్యనంతాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్ ।। 41

కురువంశమును ఆనందింపజేసే ఓ అర్జునా! ఈ మోక్షమార్గమునందు నిశ్చయస్వభావము గల బుద్ధి ఏకరూపముగనే ఉండును. నిశ్చయబుద్ధి లేనివారల బుద్ధులైతే అనేకభేదములు గలవి, మరియు అంతము లేనివి.

వ్యవసాయాత్మికా నిశ్చయస్వభావా **ఏకా** ఏవ **బుద్ధిః** ఇతరవిపరీతబుద్ధిశాఖాభేదస్య బాధికా సమ్యక్ప్రమాణజనితత్వాద్ ఇహ శ్రేయోమార్గే హే **కురునందన**। యాః పునః ఇతరాః బుద్ధయో యాసాం శాఖాభేద ప్రచారవశాద్ అనంతః అపారః అనుపరతః సంసారో నిత్యప్రతీతో విస్తీర్ణో భవతి, ప్రమాణజనితవివేకబుద్ధినిమిత్తవశాత్ చ ఉపరతాసు అనంతభేదబుద్ధిషు సంసారః అపి ఉపరమతే। తాః **బుద్ధయో బహుశాఖాః** బహ్వ్యః శాఖాః యాసాం తాః బహుశాఖాః బహ్వభేదాః ఇతి ఏతత్। ప్రతిశాఖాభేదేన హి అనంతాః చ **బుద్ధయః**। కేషామ్? **అవ్యవసాయినాం** ప్రమాణజనితవివేకబుద్ధి రహితానామ్ ఇతి అర్థః।। 41

కురువంశమునానందింపజేసే ఓ అర్జునా! ఈ మోక్షమార్గము నందు నిశ్చయమే స్వభావముగా గల బుద్ధి ఒక్కటియే ఉండును (మోక్షమే ఏకైకమగు ఉద్దేశ్యముగా గల బుద్ధి). ఇట్టి బుద్ధి యథార్థమైన శాస్త్రమనే ప్రమాణము (జ్ఞానసాధనము) వలన కలుగును. కావుననే, ఈ బుద్ధి దీనికి భిన్నమైన విపరీతబుద్ధి యొక్క భిన్నభిన్నశాఖలను త్రోసిపుచ్చును. సాంసారికలక్ష్యములు గల బుద్ధియే విపరీత (అయథార్థమైన) బుద్ధి. ఈ ఇతరబుద్ధులేవైతే గలవో అవి భిన్నభిన్నములైన మార్గములయందు సంచరిస్తూ ఉండుట వలన, ఆవలి ఒడ్డు లేని సంసారమనే సముద్రము విస్తరించి ఉన్నది. ఇట్టి అనేకబుద్ధుల (ఉద్దేశ్యముల) వలననే ఈ సంసారము వెనుకకు మరలి పోకుండా శాశ్వతముగా అనుభవానికి వస్తోంది. శాస్త్రప్రమాణము వలన కలిగే ఆత్మానాత్మవివేకబుద్ధిని నిమిత్తముగా చేసుకొని దాని బలముచే ఈ అంతు లేని భిన్న భిన్నబుద్ధులు (సంసారము వెంట పడే వాసనలు) వెనుకకు మరలి పోగా, సంసారము కూడ తొలగిపోవును. ఆ (సాంసారిక) బుద్ధులు అనేకములైన శాఖలు గలవి, అంటే వాటిలో అనేకభేదములు గలవని యర్థము. పైగా, ఆ బుద్ధులు (వాసనలు) ఒక్కొక్క శాఖయందు కూడ అంతము లేని భేదములు గలవి. ఈ బుద్ధులు ఎవరివి? నిశ్చయస్వభావము లేనివారికి, అంటే శాస్త్రప్రమాణము వలన కలిగే ఆత్మానాత్మవివేకజ్ఞానము లేనివారికి అని యర్థము.

అవతారిక : యేషాం వ్యవసాయాత్మికా బుద్ధిః నాస్తి తే ---

ఎవరికైతే నిశ్చయస్వభావము గల ఉద్దేశ్యము లేదో వారు ---

యామిమాం పుష్పితాం వాచం ప్రవదంత్యవిపశ్చితః । వేదవాదరతాః పార్థ నాన్యదస్తీతి వాదినః ।। 42
కామాత్మానస్స్వర్గపరా జన్మకర్మఫలప్రదామ్ । క్రియావిశేషబహులాం భోగైశ్వర్యగతిం ప్రతి ।। 43

ఓ కుంతీపుత్రా! వివేకజ్ఞానము లేనివారలు కోరికలే స్వభావముగా గలవారై ఈ ఏ పుష్పించిన (వినుటకు సొంపైన) వాక్కును పలికెదరో, ఆ వాక్కు పుట్టుక అనే కర్మఫలమునిచ్చును. వేదములోని అర్థవాదములపై ప్రీతి గల అట్టివారికి స్వర్గమే పురుషార్థము. (స్వర్గమునిచ్చే కర్మకంటె) వేరొండు లేదని వారు చెప్పుచుందురు. ఆ వాక్కు భోగములను, ఐశ్వర్యమును పొందుట అనే లక్ష్యమునుద్దేశించి వేర్వేరు క్రియలతో నిండి యుండును.

యామ్ ఇమాం వక్ష్యమాణాం **పుష్పితాం** పుష్పితవృక్షః ఇవ శోభమానాం శ్రూయమాణరమణీయాం **వాచం** వాక్య లక్షణాం **ప్రవదంతి**। కే? **అవిపశ్చితః** అల్ప మేధసః అవివేకినః ఇతి అర్థః। **వేదవాద రతాః** బహ్వర్థవాదఫలసాధనప్రకాశకేషు

ఏ ఈ, అంటే చెప్పబోయే, పుష్పించిన, అంటే విరబూసిన చెట్టువలె శోభిల్లుచున్న, వినుటకు సొంపైన అర్థవాదవాక్యముల రూపములోనున్న వాక్కును పలికెదరో. ఎవరు? అల్పమైన ప్రజ్ఞ గలవారు, వివేకము లేనివారు అని యర్థము. అనేకములైన అర్థవాదములను (కర్మలను స్తుతించే వాక్యములు), ఫలములను, వాటికి సాధనములైన కర్మలను బోధించే వేదవాక్యములయందు

ఏషా తే తుభ్యం అభిహితా ఉక్తా సాంఖ్యే పరమార్థవస్తువివేకవిషయే బుద్ధిః జ్ఞానం సాక్షాత్ శోకమోహాదిసంసారహేతుదోషనివృత్తికారణమ్। యోగే తు తత్ప్రాప్త్యుపాయే నిస్సంగతయా ద్వంద్వప్రహాణపూర్వకమ్ ఈశ్వరారాధనార్థే కర్మయోగే కర్మానుష్ఠానే సమాధియోగే చ ఇమాం అనంతరమ్ ఏవ ఉచ్యమానాం బుద్ధిం శృణు।।

పరమార్థమగు వస్తువు ఆత్మ. దానికి అనాత్మతో గల వివేకము విషయములో నేను నీ కొరకు ఈ జ్ఞానమును ఉపదేశించితిని. శోకము, మోహము, భయము మొదలైన సంసారమునకు హేతువైన అజ్ఞానమనే దోషమును పోగొట్టుటయందు ఈ జ్ఞానము సాక్షాత్తుగా కారణమగుచున్నది. ఆ జ్ఞానమును పొందే ఉపాయమైతే యోగము. ఫలాసక్తి లేకుండా లాభనష్టములు మొదలైన ద్వంద్వములను విడనాడి ఈశ్వరుని ఆరాధించుట కొరకై కర్మను చేయుట కర్మయోగము. అట్టి కర్మయోగము విషయములోఈ జ్ఞానమును -- అంటే, నేను వెనువెంటనే చెప్పున్న జ్ఞానమును -- కూడా వినుము. చిత్తైకాగ్రత అనే సమాధి కూడా కర్మయోగమే. దానిని కూడా వినుము.

అవతారిక : తాం బుద్ధిం స్తౌతి ప్రరోచనార్థమ్ ---

అభిరుచిని కలిగించుటకై భగవానుడు ఆ జ్ఞానమును స్తుతించుచున్నాడు ---

బుద్ధ్యా యయా యోగవిషయయా యుక్తో హే పార్థ కర్మబంధం కర్మ ఏవ ధర్మా ధర్మాఖ్యో బంధః కర్మబంధః, తం ప్రహాస్యసి ఈశ్వరప్రసాదనిమిత్తజ్ఞానప్రాప్తేః ఇతి అభిప్రాయః।। 39

ఓ కుంతీపుత్రా! కర్మయోగము విషయముగా గల ఏ జ్ఞానముచే నీవు కర్మబంధమును తొలగించుకొనెదవో (ఆ జ్ఞానమును వినుము). ధర్మ-అధర్మములనే కర్మలే బంధము. ఈశ్వరుని అనుగ్రహము వలన కలిగే జ్ఞానముచే ఆ కర్మబంధము తొలగిపోవునని అభిప్రాయము.

అవతారిక : కిం చ అన్యత్ ---

ఇంతే గాక మరియొక విషయమ్ము ---

నేహాభిక్రమనాశోస్తి ప్రత్యవాయో న విద్యతే।
స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్।। 40

ఈ కర్మయోగమునందు ప్రారంభించినది చెడిపోవుట గాని, ప్రత్యవాయము (విపరీత ఫలము) గాని లేదు. ఈ యోగమనే ధర్మముయొక్క అల్పమైనమూ పెద్ద (సంసార) భయమునుండి రక్షించును.

న ఇహ మోక్షమార్గే కర్మయోగే అభిక్రమనాశః అభిక్రమణమ్ అభిక్రమః ప్రారంభః తస్య నాశో నాస్తి యథా కృష్యాదేః। యోగవిషయే ప్రారంభస్య న అనైకాంతికఫలత్వమ్ ఇతి అర్థః। కిం చ న అపి చికిత్సావత్ ప్రత్యవాయో విద్యతే। కిం తు భవతి? స్వల్పమ్ అపి అస్య యోగధర్మస్య అనుష్ఠితం త్రాయతే రక్షతి మహతః సంసారభయాత్ జన్మమరణాదిలక్షణాత్।। 40

వ్యవసాయం మొదలగువాటిలో ఒకప్పుడు చేసిన ప్రయత్నమంతా వ్యర్థమయ్యే అవకాశం ఉంది. కాని, మోక్షమునకు దారి తీసే ఈ కర్మయోగమునందు ప్రారంభము నష్టమగుట లేదు. అనగా, కర్మయోగము విషయములో చేసిన ఆరంభము ఖచ్చితముగా ఫలమిచ్చుననే హామీ లేదనే మాట లేదు. ఇంతేగాక, వైద్యంలో ఒకప్పుడు వికటించవచ్చును. ఆ విధముగా విపరీతఫలమునిచ్చుట కూడా కర్మయోగములో లేదు. మరి యేమున్నది? ఈ యోగధర్మము -- ఏ కొంచెము అనుష్ఠించినా -- సంసారము వలని మహాభయమునుండి రక్షించును. పుట్టుక-మరణము, సుఖము-దుఃఖము అనే ప్రవాహమే సంసారముయొక్క రూపము.

అవతారిక : యా ఇయం సాంఖ్యే బుద్ధిః ఉక్తా యోగే చ వక్ష్యమాణలక్షణా సా ---

ఆత్మానాత్మవివేకమునకు చెందిన ఈ (గడచిన) జ్ఞానము చెప్పబడినది. కర్మయోగముయొక్క స్వరూపమును కూడ భగవానుడు చెప్పబోతున్నాడు. అది (జ్ఞానయోగము, కర్మయోగము)-

వేదవాక్యేషు రతాః। హే **పార్థ** న **అన్యత్** స్వర్గప్రాప్త్యాదిఫలసాధనేభ్యః కర్మభ్యః **అస్తి** ఇతి ఏవం **వాదినః** వదనశీలాః। **తే** చ **కామాత్మానః** కామస్వభావాః కామపరాః ఇతి అర్థః। స్వర్గపరాః స్వర్గః పరః పురుషార్థో యేషాం తే స్వర్గపరాః స్వర్గప్రధానాః **జన్మ కర్మఫలప్రదామ్**, కర్మణః ఫలం కర్మఫలమ్, జన్మైవ కర్మఫలం జన్మకర్మఫలమ్, తత్ ప్రదదాతి ఇతి జన్మకర్మఫలప్రదా, తాం వాచం ప్రవదంతి ఇతి అనుషజ్యతే।।

క్రియావిశేషబహులాం క్రియాణాం విశేషాః క్రియావిశేషాః, తే బహులాః యస్యాం వాచి తాం స్వర్గపశుపుత్రాద్యర్థాః యయా వాచా బాహుల్యేన ప్రకాశ్యంతే। **భోగైశ్వర్యగతిం ప్రతి** భోగాః చ ఐశ్వర్యం చ భోగైశ్వర్యే, తయోః గతిః ప్రాప్తిః భోగైశ్వర్యగతిః, తాం ప్రతి సాధనభూతాః యే క్రియావిశేషాః తద్బహులాం తాం వాచం ప్రవదంతో **మూఢాః** సంసారే పరివర్తంతే ఇతి అభిప్రాయః।। 42, 43

ప్రీతి గలవారు. ఓ కుంతీపుత్రా! స్వర్గమును పొందుట, భోగములను అనుభవించుట మొదలైన ఫలములకు సాధనములైన కర్మలకంటె ఇంకొకటి లేదని చెప్పే స్వభావము గలవారు. పైగా, వారు కోరికలే స్వభావముగా గలవారు, అంటే కోరికలే (కోరబడే భోగ్యములే) లక్ష్యముగా గలవారని యర్థము. వారికి స్వర్గమే పరమపురుషార్థము, అంటే స్వర్గమే ప్రధానమైనవారు. జన్మకర్మ ఫలప్రదామ్ అంటే పుట్టుక అనే కర్మఫలమునిచ్చేది వాక్కు. ప్రవదంతి - పలికెదరు, అనే క్రియతో దీనిని అన్వయించుకోవాలి. (ఆయా ఫలముననుభవించుటకై ఆయా లోకములలో పుట్టాలి కాబట్టి కర్మలకు పుట్టుకయే ఫలమని చెప్పబడినది).

స్వర్గము, పశుసంపద, సంతానము, ధనము మొదలైనవి లక్ష్యములుగా గల వేర్వేరు కర్మలు అధికముగా ఏ వాక్కుచే అధికముగా ప్రకాశింపజేయబడునో ఆ వాక్కు క్రియావిశేష బహులా అనబడును. భోగములు, ఐశ్వర్యము అని ద్వంద్వము. వాటిని పొందుట అనే లక్ష్యమునుద్దేశించి ఏ వేర్వేరు కర్మలు సాధనములో, అట్టి కర్మలతో నిండి ఉండే ఆ వాక్కును పలుకుచుందురు. వారు వ్యామోహము (భోగమే పురుషార్థమనే తలంపు) ను పొందినవారు సంసారములో పరిభ్రమిస్తారని అభిప్రాయము.

అవతారిక : తేషాం చ బుద్ధి యిట్లు

భోగైశ్వర్యప్రసక్తానాం తయాపహృతచేతసామ్ ।
వ్యవసాయాత్మికా బుద్ధిస్సమాధౌ న విధీయతే ।। 44

వారు భోగములు, ఐశ్వర్యము అనువాటియందు గట్టి ఆసక్తి గలవారు. వారి బుద్ధి ఆ వాక్కుచే అపహరించబడినది (మోక్షమునందు) నిశ్చయస్వభావము గల బుద్ధి ఏకాగ్రతయందు నిలబడుట వారికి ఉండదు (లేదా, నిశ్చయస్వభావము గల జ్ఞానము అంతఃకరణమునందు ఉదయించదు).

భోగైశ్వర్యప్రసక్తానాం భోగః కర్తవ్యమ్ ఐశ్వర్యం చ ఇతి భోగైశ్వర్యయోః ఏవ ప్రణయవతాం తదాత్మభూతానాం **తయా** క్రియావిశేషబహులయా వాచా **అపహృత చేతసామ్** ఆచ్ఛాదితవివేకప్రజ్ఞానాం వ్యవసాయాత్మికా సాంఖ్యే యోగే వా **బుద్ధిః సమాధౌ**, సమాధీయతే అస్మిన్ పురుషోపభోగాయ సర్వమ్ ఇతి సమాధిః అంతఃకరణం బుద్ధిః తస్మిన్ సమాధౌ, న **విధీయతే** న భవతి ఇతి అర్థః।। 44

భోగములననుభవించాలి, ఐశ్వర్యమును కలిగి ఉండాలి అని భోగమునందు, ఐశ్వర్యమునందు మాత్రమే ప్రేమ గలవారై వాటియందు తాదాత్మ్యమును పొందియున్నవారియొక్క వివేకప్రజ్ఞ (ఆత్మానాత్మల తేడాను ప్రకాశింపజేసే బుద్ధిశక్తి) ను వేర్వేరు కర్మలను అధికముగా బోధించే ఆ వేదభాగము అపహరించి వేయును, అంటే ఆ ప్రజ్ఞ ఆ వాక్యములచే కప్పివేయబడును. వారికి జ్ఞానయోగమునందు గాని, కర్మయోగమునందు గాని నిశ్చయస్వభావము గల బుద్ధి (జ్ఞానము) అంతఃకరణమునందు ఉదయించదు. సర్వము వ్యక్తియొక్క భోగము కొరకై దీనియందు స్థాపించబడును అనే వ్యుత్పత్తిని బట్టి సమాధి అంటే అంతఃకరణమని యర్థము.

అవతారిక : యే ఏవం వివేకబుద్ధిరహితాః తేషాం కామాత్మనామ్ -

త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున ।
నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్ ।। 45

ఎవరైతే ఈ విధముగా వివేకబుద్ధి లేకుండా కోరికలతో నిండిన అంతఃకరణము కలిగి ఉండెదరో, వారికి (కర్మలను బోధించే) వేదములు త్రిగుణాత్మకమగు సంసారమును ప్రకాశింపజేయును. ఓ అర్జునా! నీవు త్రిగుణాత్మకమగు సంసారమునకు అతీతుడవు కమ్ము. సర్వదా సత్త్వగుణమునందున్నవాడవై ద్వంద్వములనుండి బయట పడుము. యోగక్షేమములను కోరనివాడవై జాగరూకుడవై ఉండుము.

త్రైగుణ్యవిషయాः, త్రైగుణ్యం సంసారో విషయः ప్రకాశయితవ్యో యేషాం తే వేదాः త్రైగుణ్యవిషయాः। త్వం తు నిస్త్రైగుణ్యో భవ అర్జున నిష్కామో భవ ఇతి అర్థः। నిర్ద్వంద్వः, సుఖదుఃఖహేతూ సప్రతిపక్షౌ పదార్థౌ ద్వంద్వశబ్దవాచ్యౌ। తతో నిర్గతో నిర్ద్వంద్వో భవ। త్వం నిత్యసత్త్వస్థः సదా సత్త్వగుణాశ్రితో భవ। తథా నిర్యోగక్షేమः, అనుపాత్తస్య ఉపాదానం యోగः, ఉపాత్తస్య రక్షణం క్షేమः। యోగక్షేమప్రధానస్య శ్రేయసి ప్రవృత్తిः దుష్కరా ఇతి అతో నిర్యోగక్షేమో భవ। ఆత్మవాన్ అప్రమత్తः చ భవ। ఏషः తవ ఉపదేశः స్వధర్మమ్ అనుతిష్ఠతः।।45

* త్రైగుణ్యము అంటే సత్త్వరజస్తమోగుణముల కార్యమైన సంసారము. దానిని ప్రకాశింపజేసే (బోధించే) వేదభాగములు త్రైగుణ్యవిషయములనబడును. ఓ అర్జునా! నీవైతే మూడు గుణములకు అతీతుడవు కమ్ము, అంటే కామనలు లేనివాడవు కమ్ము. ఒకదానికి ఒకటి విరుద్ధముగా ఉండి సుఖదుఃఖములను కలిగించే (శీతోష్ణాది) జంట తత్త్వములకు ద్వంద్వములని పేరు. నీవు వాటినుండి నిష్క్రమించుము (వాటిని సహించుము). నీవు సర్వకాలములలో సత్త్వగుణమును ఆశ్రయించి ఉండుము. అదే విధముగా, యోగక్షేమములు లేనివాడవు కమ్ము. ఇంకనూ లభించని దానిని సంపాదించుట యోగము, లభించియున్న దానిని కాపాడుకొనుట క్షేమము అనబడును. యోగక్షేమములే ప్రధానమైన వానికి మోక్షమార్గమునందు ప్రవర్తిల్లుట దుర్ఘటము. ఇందువలన యోగక్షేమములు లేనివాడవు కమ్ము. ఆత్మ (బుద్ధి) వంతుడవు, అంటే జాగరూకుడవు (భోగముల యెడల సావధానుడవు) కమ్ము. స్వధర్మమునను ష్ఠిస్తున్న నీకు ఉపదేశమిదే.

అవతారిక : సర్వేషు వేదోక్తేషు కర్మసు యాని అనంతాని ఫలాని తాని న అపేక్ష్యంతే చేత్ కిమర్థం తాని ఈశ్వరాయ ఇతి అనుష్ఠీయంతే? ఇత్యుచ్యతే, శృణు।।

వేదముచే విధించబడిన కర్మలన్నింటియందు అనంతములైన ఫలములేవి గలవో, ఆ ఫలములపై అపేక్షయే లేని పక్షములో, వాటిలో కొన్నింటిని కర్మయోగము పేరుతో ఈశ్వరుని కొరకు సమర్పిస్తూ ఏల అనుష్ఠించవలెను? (ఫలమే లేదు గనుక కర్మయోగము వ్యర్థమని ప్రశ్నయొక్క తాత్పర్యము) అన్నచో, సమాధానము చెప్పబడుచున్నది. వినుము.

యావానర్థ ఉదపానే సర్వతస్సంప్లుతోదకే ।
తావాన్ సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః ।। 46

నూతియందు ఎంతటి ఫలము (నీరు త్రాగుట ఇత్యాది) గలదో, అంతటా వ్యాపించియున్న నీరు గల జలాశయమునందు ఆ ఫలము అంతర్గతమై యుండును. వేదములు (వేదవిహితకర్మలు) అన్నింటియందు ఎంతటి కర్మఫలము గలదో, ఆత్మతత్త్వమునెరింగిన బ్రహ్మజ్ఞానియొక్క మహాఫలములో అది అంతర్గతమై యుండును.

యథా లోకే కూపతడాగాద్యనేకస్మిన్ **ఉదపానే** పరిచ్ఛిన్నోదకే **యావాన్** యావత్పరిమాణः స్నానపానాదిः **అర్థः** ఫలం ప్రయోజనం స సర్వः అర్థः సర్వతः

లోకంలో ఎలాగైతే నూయి, చెరువు, దిగుడు బావి మొదలైన అనేకములైన కొద్ది నీరు ఉండే జలాశయములయందు స్నానము, నీరు త్రాగుట, పాదప్రక్షాళనము మొదలైన ఫలము (లేక ప్రయోజనము) ఏ పరిమాణములో లభించునో, ఆ ప్రయోజనమంతా

సంప్లుతోదకే తావాన్ ఏవ సంపద్యతే తత్ర అంతర్భవతి ఇతి అర్థః। ఏవం **తావాన్** తావత్పరిమాణః ఏవ సంపద్యతే **సర్వేషు వేదేషు** వేదోక్తేషు కర్మసు యః అర్థో యత్ కర్మఫలం సః అర్థో **బ్రాహ్మణస్య** సన్న్యాసినః పరమార్థతత్త్వం **విజానతో** యః అర్థో విజ్ఞానఫలం సర్వతస్సంప్లుతోదకస్థానీయం తస్మిన్ తావాన్ ఏవ సంపద్యతే తత్ర ఏవ అంతర్భవతి ఇతి అర్థః ।।

సర్వం తదభిసమేతి యత్కించ ప్రజాస్సాధు కుర్వంతి యస్తద్వేద యత్స వేద (ఛాందోగ్యోపనిషత్, 4-1-4) ఇతి శ్రుతేః। సర్వం కర్మాఖిలమ్ (4-33) ఇతి చ వక్ష్యతి। తస్మాత్ ప్రాగ్ జ్ఞాననిష్ఠాధికారప్రాప్తేః కర్మణి అధికృతేన కూపతడాగాద్యర్థస్థానీయమ్ అపి కర్మ కర్తవ్యమ్।। 46

అంతటా వ్యాపించిన నీరు గల పెద్ద జలాశయమునందు సంపన్న మగును. అంటే, చిన్న నీటి కుంట వలన లభించే ఫలము పెద్ద జలాశయముయొక్క ఫలమునందు అంతర్గతమగునని అర్థము. ఇదే విధముగా, వేదములన్నింటియందు, అంటే వేదవిహితమైన కర్మలన్నింటియందు ఏ కర్మఫలము లభించునో, ఆ ఫలము సర్వసంగపరిత్యాగియై పరమార్థమైన ఆత్మతత్త్వమునెరింగిన బ్రహ్మజ్ఞానికి సంపన్నమగును. అంటే ఆత్మజ్ఞానముయొక్క ఫలము దృష్టాంతములోని మహాజలాశయముయొక్క ప్రయోజనమువంటిది. అనగా, వేదోక్తకర్మలన్నింటి ఫలము ఆత్మజ్ఞానఫలమునందు అంతర్గతమగునని అర్థము.

ఏలయనగా, ఆతడు (రైక్వుడు) ఏ తత్త్వమునెరింగినాడో దానిని ఎవడు తెలియునో వానికి, జనులు ఏయే సత్కర్మలను చేయుదురో అవన్నీ వశమగును, అని శ్రుతి చెప్పుచున్నది. కర్మ అంతయు నిరాటంకముగా జ్ఞానమునందు అంతర్గతమగును, అని కూడ భగవానుడు చెప్పబోవుచున్నాడు. కావున, ఆత్మజ్ఞాననిష్ఠయందు యోగ్యత లభించుటకు పూర్వము కర్మయందు అధికారము గల సాధకుడు -- దృష్టాంతములో నుయ్యి, చెరువు మొదలైన చిన్న జలాశయముతో పోల్చబడిన పరిచ్ఛిన్నఫలమునిచ్చే కర్మను కూడ -- చేయదగును.

కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన ।
మా కర్మఫలహేతుర్భూర్మా తే సంగోస్త్వకర్మణి ।। 47

నీకు కర్మయందు మాత్రమే అధికారము (సంబంధము) గలదు. ఫలములయందు అధికారము (సంబంధము, అంటే తృష్ణ) ఏనాడైనను లేదు (అంటే, ఫలతృష్ణతో చేసే కామ్యకర్మలయందు అధికారము లేదు). నీవు (ఫలతృష్ణతో కర్మను చేయుట ద్వారా) కర్మఫలమునకు కారణము కావద్దు (లేదా, కర్మఫలముచే ప్రేరితుడై ప్రవర్తిల్లువాడవు కావద్దు). నీకు కర్మను చేయకపోవుటయందు ప్రీతి లేకుండుగాక!

కర్మణి ఏవ అధికారో న జ్ఞాననిష్ఠాయాం **తే** తవ। తత్ర చ కర్మ కుర్వతో **మా ఫలేషు** అధికారః అస్తు, కర్మఫలతృష్ణా మా భూత్ కదాచన కస్యాంచిద్ అపి అవస్థాయామ్ ఇతి అర్థః। యదా కర్మఫలే తృష్ణా తే స్యాత్ తదా కర్మ ఫలప్రాప్తేః హేతుః స్యాః। ఏవం **మా కర్మఫలహేతుః భూః**। యదా హి కర్మఫలతృష్ణాప్రయుక్తః కర్మణి ప్రవర్తతే, తదా కర్మఫలస్య ఏవ జన్మనో హేతుః భవేత్। యది కర్మఫలం న ఇష్యతే కిం కర్మణా దుఃఖరూపేణ? ఇతి **మా తే తవ సంగః అస్తు అకర్మణి** అకరణే ప్రీతిః మా భూత్।। 47

నీకు కర్మయందు మాత్రమే అధికారము గలదు, జ్ఞాననిష్ఠయందు లేదు. అది యట్లుండ, కర్మను చేసే నీకు ఫలములయందు అధికారము లేకుండుగాక! అంటే, కర్మల ఫలములయందు తృష్ణ ఎప్పుడైనను, ఎటువంటి అవస్థయందైనను లేకుండుగాక! అని యర్థము. నీకు ఎప్పుడైతే కర్మఫలమునందు తృష్ణ కలుగునో, అప్పుడు కర్మఫలమును పొందుటకై కారణము అగుదువు. ఈ విధముగా, కర్మఫలమునకు హేతువు కావద్దు. ఎందుకంటే, ఎప్పుడైతే మానవుడు కర్మఫలమునందలి తృష్ణచే ప్రేరితుడై కర్మను చేయుచున్నాడో, అప్పుడు కర్మఫలమైన స్వర్గాదిజన్మకు కూడ హేతువు అగును. కర్మఫలము కోరబడని పక్షములో దుఃఖ (శ్రమ) రూపమైన కర్మతో పని యేమి? అని కర్మను మానివేయుటయందు నీకు ప్రీతి కలుగకుండు గాక!

అవతారిక : యది కర్మఫలప్రయుక్తేన న కర్తవ్యం కర్మ కథం తర్హి కర్తవ్యమ్? ఇతి ఉచ్యతే ---

సాధకుడు కర్మఫలముచే ప్రేరితుడై కర్మను చేయరాదన్నచో, అట్లైతే కర్మను ఏ విధముగా చేయవలెను? అన్నచో, చెప్పబడుచున్నది.

యోగస్థః కురు కర్మాణి సంగం త్యక్త్వా ధనంజయ ।
సిద్ధ్యసిద్ధ్యోస్సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే ।। 48

(సాధనరూపమైన) సంపదను జయించిన ఓ అర్జునా! (ఫలమునందలి) ఆసక్తిని విడిచిపెట్టి కార్యసిద్ధియందు, కార్యము సిద్ధించకపోవుటయందు కూడా సమానముగా ఉండువాడవై, అట్టి యోగమునందున్నవాడవై కర్మలను చేయుము. ఇట్టి సమానత్వమే యోగమనబడుచున్నది.

యోగస్థః సన్ **కురు కర్మాణి** కేవలమ్ ఈశ్వరార్థమ్। తత్ర అపి ఈశ్వరో మే తుష్యతు ఇతి **సంగం త్యక్త్వా ధనంజయ**। ఫలతృష్ణాశూన్యేన క్రియమాణే కర్మణి సత్త్వశుద్ధిజా జ్ఞానప్రాప్తిలక్షణా సిద్ధిః। తద్విపర్యయజా అసిద్ధిః। తయోః **సిద్ధ్యసిద్ధ్యోః** అపి **సమః** తుల్యో **భూత్వా** కురు కర్మాణి। కః అసౌ యోగో యత్రస్థః కురు ఇతి ఉక్తమ్? ఇదమ్ ఏవ తత్ **సిద్ధ్యసిద్ధ్యోః సమత్వం యోగ ఉచ్యతే** ।।48

యోగమునందున్నవాడవై కేవలము (ఫలాపేక్ష లేకుండా) ఈశ్వరుని (ప్రసన్నత) కొరకు కర్మలను చేయుము. సంపదను జయించిన ఓ అర్జునా! ఆ విధంగా ఈశ్వరుని కొరకు కర్మలను చేసేటప్పుడు కూడా, ఈశ్వరుడు నా కొరకు సంతోషించుగాక! అనే ఆసక్తిని విడిచిపెట్టి (చేయుము). ఫలమునందు తృష్ణ లేకుండా కర్మను చేస్తూంటే అంతఃకరణము శుద్ధమై దాని వలన ఆత్మజ్ఞానము ఉదయించును. అదే సిద్ధి. దానికి విరుద్ధముగా అంతఃకరణము శుద్ధము కాకుండుట (రాగద్వేషములు ఉండుట) అసిద్ధి. ఆ సిద్ధి-అసిద్ధులు రెండింటియందు కూడా సమానుడవై కర్మలను చేయుము. యోగమునందు నిలిచి చేయుము అని భగవానుడు చెప్పిన ఈ యోగమేది? అది ఇదియే. సిద్ధి-అసిద్ధులయందు (హర్షవిషాదములు లేకుండా) సమానముగా ఉండుటయే యోగమని (మహాత్ములచే) చెప్పబడుచున్నది.

అవతారిక : యత్పునః సమత్వబుద్ధియుక్తమ్ ఈశ్వరారాధనార్థం కర్మ, ఏతస్మాత్ కర్మణః ---

సమత్వబుద్ధితో కూడి ఈశ్వరుని ఆరాధించుట కొరకై చేయబడే కర్మ యేది గలదో, ఈ కర్మకంటె ---

దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ ।
బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణాః ఫలహేతవః ।। 49

ఓ ధనంజయా! బుద్ధియోగము (నిష్కామకర్మయోగము) కంటె (ఫలతృష్ణతో చేసే) కర్మ నిశ్చయముగా చాలా తక్కువది. (యోగరూపమైన) బుద్ధియందు ఆశ్రయమును కోరుకొనుము. ఫలముచే ప్రేరితులై కర్మలను చేయువారు దీనులు.

దూరేణ అతివిప్రకర్షేణ **హి అవరం** నికృష్టం **కర్మ** ఫలార్థినా క్రియమాణం **బుద్ధియోగాత్** సమత్వబుద్ధియుక్తాత్ కర్మణో జన్మమరణాదిహేతుత్వాత్ **ధనంజయ**। యతః ఏవం యోగవిషయాయాం **బుద్ధౌ** తత్పరిపాకజాయాం వా సాంఖ్యబుద్ధౌ **శరణం** ఆశ్రయమ్ అభయప్రాప్తికారణం **అన్విచ్ఛ** ప్రార్థయస్వ। పరమార్థజ్ఞానశరణో భవ ఇతి అర్థః। యతః అవరం కర్మ

ఓ ధనంజయా! ఫలమును కోరువానిచే చేయబడుచున్న కర్మ సమత్వబుద్ధితో కూడియున్న కర్మ అనే బుద్ధియోగము కంటె నిశ్చయముగా చాలా తక్కువది. ఎందుకంటే, ఆ (ఫలమును కోరి చేసే) కర్మ పుట్టుక-చావు-సుఖము-దుఃఖము మొదలగువాటిని కలిగించును. ఈ తేడా ఇట్లు ఉన్నది గనుక, యోగము విషయముగా గల బుద్ధి (సమత్వబుద్ధి) యందు గాని, లేక ఆ సమత్వబుద్ధితో కూడిన కర్మ పరిపక్వమై కలిగే ఆత్మానాత్మవివేక బుద్ధియందు గాని ఆశ్రయమును కోరుకొనుము. అట్టి ఆశ్రయము అభయము (మోక్షము) ను పొందుటకు కారణమగును.

కుర్వాణాః కృపణాః దీనాః ఫలహేతవః ఫలతృష్ణాప్రయుక్తాః సంతః, యో వా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాస్మాల్లోకాత్ప్రైతి స కృపణః (బృహదారణ్యకోపనిషత్, 3-8-10) ఇతి శ్రుతేః।। 49

ఎందుకంటే, ఫలమునందలి తృష్ణచే ప్రేరితులై నికృష్టమైన (ఫలము కొరకు చేసే) కర్మను చేయుచున్నవారు దీనులు. వారు దీనులనుటకు కారణమేమంటే, ఓ గార్గీ! ఎవడైతే ఈ అక్షర పరబ్రహ్మను తెలియకుండా ఈ కర్మలోకమునుండి నిర్గమించునో (మరణించునో), అట్టివాడు దీనుడు, అని శ్రుతి చెప్పుచున్నది.

అవతారిక: సమత్వబుద్ధియుక్తః సన్ స్వధర్మమ్ అనుతిష్ఠన్ యత్ ఫలం ప్రాప్నోతి తత్ శృణు ---

సమత్వబుద్ధితో కూడినవాడై స్వధర్మమును అనుష్ఠిస్తున్న సాధకుడు ఏ ఫలమును పొందునో, దానిని గురించి వినుము ---

బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృతదుష్కృతే ।
తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలమ్ ।। 50

ఈ లోకమునందు సమత్వబుద్ధితో కూడినవాడు పుణ్యపాపములను రెండింటినీ విడిచిపెట్టును. కావున, సమత్వబుద్ధియోగము కొరకు ఉద్యమించుము. కర్మలయందలి నేర్పరితనమే యోగము.

బుద్ధియుక్తః సమత్వవిషయయా బుద్ధ్యా యుక్తో బుద్ధియుక్తో **జహాతి** పరిత్యజతి **ఇహ** అస్మిన్ లోకే **ఉభే సుకృతదుష్కృతే** పుణ్యపాపే సత్త్వశుద్ధిజ్ఞానప్రాప్తిద్వారేణ యతః **తస్మాత్** సమత్వబుద్ధి**యోగాయ యుజ్యస్వ** ఘటస్వ। **యోగో** హి **కర్మసు** స్వధర్మాఖ్యేషు కర్మసు వర్తమానస్య యా సిద్ధ్యసిద్ధ్యోః సమత్వబుద్ధిః ఈశ్వరార్పిత చేతస్తయా తత్ **కౌశలం** కుశలభావః। తద్ హి కౌశలం యద్బంధస్వభావాని అపి కర్మాణి సమత్వబుద్ధ్యా స్వభావాత్ నివర్తంతే। తస్మాత్ సమత్వబుద్ధియుక్తో భవ త్వమ్।। 50

సమత్వమునకు చెందిన బుద్ధితో కూడినవాడు అంతఃకరణశుద్ధిని, ఆత్మజ్ఞానమును పొందుట ద్వారా ఈ లోకమునందు పుణ్యపాపములను రెండింటినీ విడిచిపెట్టును. కావున, సమత్వబుద్ధి అనే యోగము కొరకు ఉద్యమించుము. ఏలయనగా, స్వధర్మము అనబడే కర్మలయందు ప్రవర్తిల్లుచున్న వ్యక్తియొక్క మనస్సు ఈశ్వరునకు అర్పించబడిన కారణముగా సిద్ధి-అసిద్ధులయందు ఏ సమత్వ (హర్షవిషాదములు లేని) బుద్ధి గలదో అదియే నేర్పరితనము. ఎందుకంటే, బంధించే స్వభావము గల కర్మలు కూడా సమత్వబుద్ధి కారణముగా తమ స్వభావమునుండి నివృత్తములగుట యేది గలదో అదియే నేర్పరితనము గదా! కావున, నీవు సమత్వబుద్ధిని కలిగియుండుము.

అవతారిక : యస్మాత్ ---

ఎందువలననగా ---

కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణః ।
జన్మబంధవినిర్ముక్తాః పదం గచ్ఛంత్యనామయమ్ ।। 51

ఏలయనగా, సమత్వబుద్ధితో కూడినవారు జ్ఞానులై కర్మలనుండి పుట్టే ఫలమును విడిచిపెట్టి, పుట్టుక అనే బంధముచే విడిచిపెట్టబడినవారై, ఉపద్రవములు లేని మోక్షపదమును పొందెదరు.

కర్మజం ఫలం త్యక్త్వా ఇతి వ్యవహితేన సంబంధః। ఇష్టానిష్టదేహ ప్రాప్తిః **కర్మజం ఫలం** కర్మభ్యో జాతం **బుద్ధియుక్తాః** సమత్వబుద్ధియుక్తాః **హి** యస్మాత్ ఫలం త్యక్త్వా పరిత్యజ్య **మనీషిణో** జ్ఞానినో భూత్వా **జన్మబంధవినిర్ముక్తాః** జన్మ ఏవ బంధో జన్మబంధః తేన వినిర్ముక్తాః

కర్మజమ్ అనే పదమును దూరముగా ఉన్న ఫలం త్యక్త్వా తో కలిపి అన్వయించుకోవాలి. అభీష్టమైన మరియు ఇష్టము కాని దేహములు లభించుటయే కర్మలనుండి పుట్టే ఫలము. హి - ఏలయనగా. సమత్వబుద్ధితో కూడినవారు ఫలమును విడిచిపెట్టి జ్ఞానులగుదురు. పుట్టుకయే బంధము. వారు ఆ బంధముచే విడిచిపెట్టబడినవారై, సర్వవ్యాపకుడగు పరమాత్మయొక్క సర్వోత్కృష్టమైన మోక్షమనే పదమును పొందెదరు. ఆ గతి ఆమయములు

జీవంతః ఏవ జన్మబంధవినిర్ముక్తాః సంతః పదం పరమం విష్ణోః మోక్షాఖ్యం గచ్ఛంతి అనామయం సర్వోపద్రవరహితమ్ ఇతి అర్థః।।

అథవా బుద్ధియోగాద్ధనంజయ (49) ఇతి ఆరభ్య పరమార్థదర్శనలక్షణా ఏవ సర్వతస్సంప్లుతోదకస్థానీయా కర్మయోగజసత్త్వశుద్ధిజనితా బుద్ధిః దర్శితా సాక్షాత్సంకృత దుష్కృతప్రహాణాదిహేతుత్వశ్రవణాత్।।51

అవతారిక: యోగానుష్ఠానజనితసత్త్వశుద్ధిజా బుద్ధిః కదా ప్రాప్యతే? ఇతి ఉచ్యతే ---

లేనిది, అంటే సకలములైన ఉపద్రవములు లేనిది అని యర్థము.

49-51 శ్లోకములలోని బుద్ధిశబ్దమును (సమత్వబుద్ధి అని కాకుండా) పరమార్థమైన ఆత్మతత్త్వముయొక్క సాక్షాత్కారము అనే అర్థములో వ్యాఖ్యానించవచ్చును. ఎందుకంటే, సాక్షాత్తుగా పుణ్యపాపములను పోగొట్టుటకు కారణముగా ఆ బుద్ధి వర్ణించబడినది (50). కర్మయోగము వలన కలిగే అంతఃకరణశుద్ధి వలన అట్టి సాక్షాత్కారము కలుగును. ఆ సాక్షాత్కారము 46 వ శ్లోకములోని దృష్టాంతములో అంతటా వ్యాపించిన నీరు గల మహాజలాశయముతో పోల్చబడినది.

కర్మయోగమునానుష్ఠించుట వలన అంతఃకరణశుద్ధి కలిగి ఆత్మ జ్ఞానము ఎప్పుడు పొందబడును? అన్నచో, చెప్పబడుచున్నది ---

యదా తే మోహకలిలం బుద్ధిర్వ్యతితరిష్యతి ।
తదా గంతాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ ।। 52

ఎప్పుడైతే నీ బుద్ధి అవివేకమనే కాలుష్యమును దాటివేయునో, అప్పుడు వినవలసియున్న మరియు వినియున్న (కర్మఫలములకు, అంటే కర్మఫలముల యెడల) వైరాగ్యమును పొందగలవు.

యదా యస్మిన్ కాలే **తే** తవ **మోహకలిలం** మోహాత్మకమ్ అవివేకరూపం కాలుష్యం యేన ఆత్మానాత్మవివేకబోధం కలుషీకృత్య విషయం ప్రతి అంతఃకరణం ప్రవర్తతే తత్ తవ **బుద్ధిః వ్యతితరిష్యతి** వ్యతిక్రమిష్యతి శుద్ధిభావమ్ ఆపత్స్యతే ఇతి అర్థః। **తదా** తస్మిన్ కాలే **గంతాసి** ప్రాప్స్యసి **నిర్వేదం** వైరాగ్యం **శ్రోతవ్యస్య శ్రుతస్య చ** తదా శ్రోతవ్యం శ్రుతం చ నిష్ఫలం ప్రతిపద్యతే ఇతి అభిప్రాయః।।

అవతారిక : మోహకలిలాత్యయద్వారేణ లబ్ధాత్మవివేకజప్రజ్ఞః కదా కర్మయోగజం ఫలం పరమార్థయోగమ్ అవాప్స్యామి ఇతి చేత్తచ్ఛృణు ---

మోహము అనగా అవివేకము. అది ఒక (బుద్ధిలోని) కాలుష్యము. ఆ కాలుష్యము ఆత్మ-అనాత్మల వివేకముయొక్క జ్ఞానమును కలిచివేయును. దానిచే బుద్ధి భోగముల యెడల ప్రవర్తిల్లును. నీ బుద్ధి ఆ కాలుష్యమును ఏ కాలమునందైతే దాటివేయునో, అనగా శుద్ధమైన స్థితిని పొందునో అని యర్థము. ఆ కాలమునందు వినవలసియున్నదానికి, విన్నదానికి కూడ వైరాగ్యమును పొందగలవు. అనగా, వినవలసియున్నది (అంటే ఇంకనూ విననిది) మరియు వినియున్నది (కర్మఫలము) కూడా నిరర్థకము (అనపేక్షితము) అగునని అభిప్రాయము. 52

అవివేకమనే కాలుష్యమును దాటివేయుట ద్వారా సాధకుడు ఆత్మానాత్మవివేకము వలన కలిగే ప్రజ్ఞను పొందును. అట్టి సాధకుడు కర్మయోగమునుండి పుట్టే ఫలమైన పరమార్థయోగము (ఆత్మసాక్షాత్కారము) ను ఎప్పుడు పొందగలను? అన్నచో, ఆ విషయమును వినుము ---

శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా ।
సమాధావచలా బుద్ధిస్తదా యోగమవాప్స్యసి ।। 53

శ్రుతులచే అనేకభావములను పొందియున్న నీ బుద్ధి ఎప్పుడైతే విక్షేపము లేకుండా, వికల్పములు లేకుండా ఆత్మయందు స్థిరమై నిలుచునో, అప్పుడు పరమాత్మతో ఐక్యమును పొందగలవు.

శ్రుతివిప్రతిపన్నా అనేకసాధ్యసాధన సంబంధప్రకాశనశ్రుతిభిః శ్రవణైః

వేదములు (కర్మకాండ) అనేకములైన స్వర్గాది సాధ్యములను, అగ్నిష్టోమాది సాధనములను, వాటికి గల సాధ్యసాధన

విప్రతిపన్నా నానా ప్రతిపన్నా శ్రుతివిప్రతిపన్నా విక్షిప్తా సతీ తే తవ **బుద్ధిః** యదా యస్మిన్ కాలే **స్థాస్యతి** స్థిరీభూతా భవిష్యతి నిశ్చలా విక్షేపచలనవర్జితా సతీ। సమాధౌ, సమాధీయతే చిత్తమ్ అస్మిన్ ఇతి సమాధిః ఆత్మా, తస్మిన్ ఆత్మని ఇతి ఏతత్। **అచలా** తత్ర అపి వికల్పవర్జితా ఇతి ఏతత్। బుద్ధిః అంతఃకరణం **తదా** తస్మిన్ కాలే **యోగమ్ అవాప్స్యసి** వివేకప్రజ్ఞాం సమాధిం ప్రాప్స్యసి।। 53

సంబంధమును తెలుపుడు జేయుచున్నవి. వాటిని విని విని బుద్ధి అనేకభావములను పొందును. ఆ విధముగా విక్షిప్తమైన (పలు దిశలలో విసిరివేయబడిన) నీ బుద్ధి ఏ కాలమునందైతే స్థిరముగా అయి, విక్షేపరూపమైన చలనము లేనిదై అగునో --. చిత్తము దీని యందు విలీనము చేయబడును అనే వ్యుత్పత్తిని బట్టి సమాధి అనగా ఆత్మ. కావున, సమాధౌ అనగా ఆత్మయందు అని అర్థము. బుద్ధి ఆత్మయందు స్థిరమై, దానియందైననూ వికల్పములు (వివిధ ములైన ఊహాపోహలు) లేకుండా --. నిశ్చలా అంటే విక్షేపము లేనిది. అచలా అంటే వికల్పము, అనగా జ్ఞాతృజ్ఞేయభేదము, లేనిది. అంతఃకరణము ఆ విధముగా స్థిరమైన కాలమునందు యోగమును పొందగలవు. అంటే ఆత్మానాత్మవివేకప్రజ్ఞను పొందగలవు. ఇదే వేదాంతసమాధి.

అవతారిక : ప్రశ్నబీజం ప్రతిలభ్య అర్జునః ఉవాచ లబ్ధసమాధిప్రజ్ఞస్య లక్షణబుభుత్సయా ---

అర్జునునకు ప్రశ్న వేయుటకు చాలినంత అవకాశము లభించెను. చిత్తైకాగ్రతను, వివేకప్రజ్ఞను పొందినవాని లక్షణములను ఆతడు తెలియగోరి ఇట్లు పలికెను ---

అర్జున ఉవాచ । స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ ।
స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిమ్।। 54

కేశిని సంహరించిన ఓ శ్రీకృష్ణా! చిత్తైకాగ్రతయందుండి దృఢమైన ఆత్మానాత్మవివేకము గల మహాత్ముని గురించి జనులు ఏమని వర్ణించెదరు? అట్టి స్థితప్రజ్ఞుడు ఏ విధముగా మాటలాడును? ఏ విధముగా కూర్చుండును? ఆతని వ్యవహారమెట్టిది?

స్థితా ప్రతిష్ఠితా అహమ్ అస్మి పరం బ్రహ్మ ఇతి ప్రజ్ఞా యస్య సః **స్థితప్రజ్ఞః తస్య కా భాషా** కిం భాషణం వచనమ్? కథమ్ అసౌ పరైః భాష్యతే **సమాధిస్థస్య** సమాధౌ స్థితస్య? **కేశవ! స్థితధీః** స్థితప్రజ్ఞః స్వయం వా **కిం ప్రభాషేత? కిమ్ ఆసీత? వ్రజేత కిమ్?** ఆసనం వ్రజనం వా తస్య కథమ్? ఇతి అర్థః। స్థితప్రజ్ఞస్య లక్షణమ్ అనేన శ్లోకేన పృచ్ఛతి।।

యో హి ఆదితః ఏవ సన్న్యస్య కర్మాణి జ్ఞానయోగనిష్ఠాయాం ప్రవృత్తో యః చ కర్మయోగేన, తయోః స్థితప్రజ్ఞస్య ప్రజహాతి ఇతి ఆరభ్య అధ్యాయపరిసమాప్తిపర్యంతం స్థితప్రజ్ఞలక్షణం సాధనం చ ఉపదిశ్యతే। సర్వత్ర ఏవ హి అధ్యాత్మశాస్త్రే కృతార్థలక్షణాని యాని తాని ఏవ సాధనాని

నేను పరబ్రహ్మనై ఉన్నాను అనే స్థిరమైన ప్రజ్ఞ (సాక్షాత్కారము) ఎవనికి గలదో ఆతడు స్థితప్రజ్ఞుడనబడును. వాని భాషణము, లేక వచనము, ఏమి? అంటే, ఇతరజనులు ఆత్మనిష్ఠుడైన ఈ జ్ఞాని గురించి ఏమని చెప్పుకొనెదరు? ఓ కేశవా! స్థితప్రజ్ఞుడు స్వయముగా ఎట్లు మాటలాడును? ఎట్లు కూర్చుండును? ఎట్లు వెళ్లును? ఆయన కూర్చునే విధానము, నడిచే విధానము (లోకములో వ్యవహరించే తీరు) ఎట్టిది? అని యర్థము. ఈ శ్లోకము ద్వారా అర్జునుడు స్థితప్రజ్ఞుని లక్షణమును గురించి ప్రశ్నిస్తున్నాడు.

ఒకడు ఆరంభమునుండే కర్మలను విడిచిపెట్టి (సన్న్యాసము తీసుకొని) జ్ఞానయోగనిష్ఠయందు ప్రవర్తిల్లుచున్నవాడు (అంటే వివిదిషా సన్న్యాసి). మరియొకడు కర్మయోగనిష్ఠ గలవాడు (సన్న్యాసి కాదు). వీరిద్దరికి ప్రజహాతి అనే క్రింది శ్లోకముతో మొదలిడి అధ్యాయం పూర్తయ్యేవరకు స్థితప్రత్రలక్షణమును సాధనముగా భగవానుడు ఉపదేశిస్తున్నాడు. ఎందుకంటే, అధ్యాత్మశాస్త్రములో అంతటా కృతార్థుడైనవాని లక్షణములు (నిష్కామత్వము మొదలైనవి) ఏవి గలవో అవియే సాధనములుగా

ఉపదిశ్యంతే యత్నసాధ్యత్వాత్। యాని యత్నసాధ్యాని సాధనాని లక్షణాని చ భవంతి తాని।।

ఉపదేశించబడును. ఎందుకంటే, వాటిని మనస్సంయమము అనే ప్రయత్నము ద్వారా సాధకుడు సంపాదించకోగల్గుతాడు. ఏ కృతార్థత్వసాధనములైతే ప్రయత్నముచే సంపాదించ శక్యములో, అవియే కృతార్థుని లక్షణములు కూడా అవుతాయి.

శ్రీభగవానువాచ । ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్ ।
ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే ।। 55

ప్రజహాతి ప్రకర్షేణ జహాతి పరిత్యజతి **యదా** యస్మిన్ కాలే **సర్వాన్** సమస్తాన్ **కామాన్** ఇచ్ఛాభేదాన్। హే **పార్థ మనోగతాన్** మనసి ప్రవిష్టాన్ హృది ప్రవిష్టాన్।।

అవతారిక : సర్వకామపరిత్యాగే తుష్టికారణాభావాత్ శరీరధారణనిమిత్తశేషే చ సతి ఉన్మత్తప్రమత్తస్య ఇవ ప్రవృత్తిః ప్రాప్తా ఇతి అతః ఉచ్యతే ---

ఆత్మని ఏవ ప్రత్యగాత్మస్వరూపే ఏవ **ఆత్మనా** స్వేన ఏవ బాహ్యలాభనిరపేక్షః **తుష్టః** పరమార్థదర్శనామృతరసలాభేన అన్యస్మాద్ అలంప్రత్యయవాన్ **స్థితప్రజ్ఞః** స్థితా ప్రతిష్ఠితా ఆత్మానాత్మవివేకజా ప్రజ్ఞా యస్య సః స్థితప్రజ్ఞో విద్వాన్ **తదా ఉచ్యతే**। త్యక్తపుత్రవిత్తలోకైషణః సన్న్యాసీ ఆత్మారామః ఆత్మక్రీడః స్థితప్రజ్ఞః ఇతి అర్థః।। 55

ప్రజహాతి అంటే పూర్తిగా విడిచిపెట్టును. ఓ అర్జునా! ఏ కాలమునందైతే హృదయములో ప్రవేశించిన వేర్వేరు ఇచ్ఛలనన్నింటినీ పూర్తిగా విడిచి పెట్టునో --.

కోరికలనన్నింటినీ విడిచిపెట్టేస్తే సంతోషానికి హేతువు లేకుండా పోతుంది. అయితే, దేహధారణకు నిమిత్తమైన ప్రారబ్ధము (లేదా, అన్నము తినాలనే ఇచ్ఛ) ఇంకా మిగిలే ఉంటుంది. ఆ పరిస్థితిలో స్థితప్రజ్ఞుని ప్రవర్తన పిచ్చివాని వలె, మతి మరుపు (త్రాగుబోతు) వాని వలె ఉండుననే ఆశంక ప్రాప్తము కాగా, దీనిపై భగవానుడు చెప్తున్నాడు ---

దేహము, ఇంద్రియములు, మనస్సు, బుద్ధి, అహంకారములను అనాత్మలుగా గుర్తించి నిరాకరించగా మిగిలే శుద్ధచైతన్యము ప్రత్యగాత్మయనబడును. ఆ చైతన్యస్వరూపమునందు మాత్రమే తనంత తనచేతనే సంతోషించువాడు, బాహ్యమునందలి విషయముల పొందును అపేక్షించనివాడు, పరమార్థమైన ఆత్మ తత్త్వముయొక్క సాక్షాత్కారమనే అమృతముయొక్క ఆస్వాదన యొక్క పొందుచే ఆనందించువాడు, ఇతరమునుండి అలంబుద్ధి (చాలు, ఇక వద్దు అనే నిశ్చయము) గలవాడు స్థితప్రజ్ఞుడు. స్థితమైన అంటే ప్రతిష్ఠితమైన, అంటే గట్టిగా నెలకొన్న, ప్రజ్ఞ అంటే ఆత్మ-అనాత్మవివేకమునుండి పుట్టే మెలకువ గలవాడు అని స్థితప్రజ్ఞశబ్దమునకు వ్యుత్పత్తి. అంటే జ్ఞాని. అప్పుడు (నిష్కాముడైనప్పుడు) స్థితప్రజ్ఞుడని చెప్పబడును. అంటే, సంతానమునందు, సంపదలయందు, ఇహపరలోకములయందు కూడ కామనను విడిచిపెట్టిన సర్వసంగపరిత్యాగి తన స్వరూపమునందే విశ్రాంతి గలవాడు, తన స్వరూపమునందే వినోదించువాడు స్థితప్రజ్ఞుడని యర్థము. ఇంకా యేమంటే ---

అవతారిక : కిం చ ---

దుఃఖేష్వనుద్విగ్నమనాస్సుఖేషు విగతస్పృహః ।
వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే ।। 56

దుఃఖములయందు సంక్షోభము చెందని మనస్సు గలవాడు, సుఖములయందు తొలగిపోయిన తృష్ణ గలవాడు, తొలగిపోయిన ఆసక్తి, భయము, క్రోధము గల మననశీలి స్థితప్రజ్ఞుడనబడుచున్నాడు.

దుఃఖేషు ఆధ్యాత్మికాదిషు ప్రాప్తేషు న ఉద్విగ్నం న ప్రక్షుభితం దుఃఖప్రాప్తౌ మనో

ఆధ్యాత్మిక (వ్యాధి మొదలైనవి)-ఆధిభౌతిక (పాము కాటు మొదలైనవి)-ఆధిదైవిక (అతివృష్టి మొదలైనవి) దుఃఖములు

యస్య సః అయం **అనుద్విగ్నమనాః**। తథా సుఖేషు ప్రాప్తేషు విగతా స్పృహా తృష్ణా యస్య న అగ్నిః ఇవ ఇంధనాద్యాధానే సుఖాని అనువివర్ధతే సః **విగతస్పృహః**। వీతరాగభయక్రోధో రాగః చ భయం చ క్రోధః చ వీతాః విగతాః యస్మాత్ సః **వీతరాగభయక్రోధః**। స్థితధీః స్థితప్రజ్ఞో **మునిః** సన్న్యాసీ తదా **ఉచ్యతే**।। 56

అవతారిక : కిం చ ---

సంప్రాప్తమైనప్పుడు ఎవ్వాని మనస్సు తీవ్రమగు క్షోభను పొందదో అట్టి ఈతడు అనుద్విగ్నమనాః అనబడును. అదే విధముగా, సుఖములు వచ్చినప్పుడు తొలగిన తృష్ణ గలవాడు, అంటే సుఖములు వచ్చినప్పుడు -- కట్టెలు, నెయ్యి మొదలైనవి వేసినప్పుడు మంట ప్రజ్వరిల్లినట్లుగా -- ఎవ్వాని తృష్ణ ఇబ్బడి ముబ్బడి కాదో, ఆతడు విగతస్పృహుడనబడును. ఆసక్తి, భయము, క్రోధము ఎవ్వానినుండి తొలగిపోయినవో అట్టి ముని (మననశీలుడు) యైన సర్వసంగపరిత్యాగి ఆ స్థితిని చేరినప్పుడు స్థితప్రజ్ఞుడనబడును. ఇంకా యేమంటే ---

యస్సర్వత్రానభిస్నేహస్తత్తత్ప్రాప్య శుభాశుభమ్ ।
నాభినందతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ।। 57

ఎవడైతే సర్వమునందు ఆసక్తి లేకుండనుండునో, ఆయా శుభ-అశుభములను పొంది అభినందించడో మరియు ద్వేషించడో, అట్టివాని ప్రజ్ఞ ప్రతిష్ఠితమైనది (ఆతడు స్థితప్రజ్ఞుడు).

యో మునిః సర్వత్ర దేహజీవితాదిషు అపి **అనభిస్నేహః** అభిస్నేహవర్జితః **తత్ తత్ ప్రాప్య శుభాశుభం** తత్ తత్ శుభమ్ అశుభం వా లబ్ధ్వా **న అభినందతి న ద్వేష్టి** శుభం ప్రాప్య న తుష్యతి న హృష్యతి అశుభం చ ప్రాప్య న ద్వేష్టి ఇతి అర్థః। తస్య ఏవం హర్షవిషాదవర్జితస్య వివేకజా **ప్రజ్ఞా ప్రతిష్ఠితా** భవతి।। 57

అవతారిక : కిం చ ---

ఏ మునియైతే అంతటా (దేశకాలవస్తువులన్నింటియందు), అంటే దేహము, జీవితము, భోగములు మొదలగువాటియందు కూడా ఆసక్తి లేకుండనుండునో. ఆ శుభాశుభములను పొంది అభినందించడో, ద్వేషించడో. అంటే, శుభమును పొంది ప్రత్యేకముగా సంతోషించడో, హర్షాతిరేకమును పొందడో, అశుభమును పొంది ద్వేషించడో అని యర్థము. ఈ విధముగా హర్షము గాని, విషాదము గాని లేని మునియొక్క ఆత్మానాత్మవివేకము వలన కలిగిన ప్రజ్ఞ స్థిరముగా నిలిచియుండును.

ఇంతేగాక ---

యదా సంహరతే చాయం కూర్మోఽంగానీవ సర్వశః ।
ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ।। 58

ఎప్పుడైతే ఈతడు, తాబేలు అవయవములను వలె, అన్ని విధములుగా ఇంద్రియములను ఇంద్రియముల విషయములనుండి ఉపసంహరించునో, వాని ప్రజ్ఞ ప్రతిష్ఠితమైనది.

యదా సంహరతే సమ్యగ్ ఉపసంహరతే **చ అయం** జ్ఞాననిష్ఠాయాం ప్రవృత్తో యతిః। **కూర్మః అంగానీవ సర్వశో** యథా కూర్మో భయాత్ స్వాని అంగాని ఉపసంహరతి సర్వతః ఏవం జ్ఞాననిష్ఠః **ఇంద్రియాణి ఇంద్రియార్థేభ్యః** సర్వవిషయేభ్యః ఉపసంహరతే। **తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా** ఇతి ఉక్తార్థం వాక్యమ్।। 58

ఎప్పుడైతే జ్ఞాననిష్ఠయందు ప్రవర్తిల్లే ఈ యతనశీలుడైన సాధకుడు (లేదా జ్ఞాని), సంహరతే - బాగుగా ఉపసంహారము చేయునో. ఏ విధముగానైతే తాబేలు భయము వలన తన అవయవములను (నాలుగు కాళ్లు, తోక, ముఖము) అన్ని విధములుగా వెనుకకు లాగుకొనునో, ఇదే విధముగా జ్ఞాననిష్ఠుడైన యతి ఇంద్రియములను అన్ని వైపులనుండి, అంటే సకలములైన (శబ్దాది) ఇంద్రియవిషయములనుండి ఉపసంహారము చేయునో (అంటే ఇంద్రియములు విషయములవైపు చూపే మొగ్గును నివారించునో), వానియొక్క వివేకప్రజ్ఞ స్థిరమై నిలుచును. తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా అనే వాక్యమును ఇదివరలో వివరించడమైనది.

అవతారిక : తత్ర విషయాన్ అనాహరతః ఆతురస్య అపి ఇంద్రియాణి నివర్తంతే కూర్మాంగాని ఇవ సంహ్రియంతే, న తు తద్విషయో రాగః। సః కథం సంహ్రియతే? ఇతి ఉచ్యతే ---

అది యట్లుండ, రోగి కూడా శబ్దాది విషయములను స్వీకరించడు. వాని ఇంద్రియములు కూడా వెనుకకు మరలును; తాబేలుయొక్క అవయవములు వలె ఉపసంహరించబడును. కాని, ఆ భోగముల యెడల ఉండే ఆసక్తి మాత్రము పోదు. అది ఏ విధముగా తొలగిపోవును? అన్నచో, ఉత్తరమీయబడుచున్నది ---

విషయా వినివర్తంతే నిరాహారస్య దేహినః ।
రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే ।। 59

ఇంద్రియములను శబ్దాది విషయములనుండి నివృత్తము చేసిన మానవునకు విషయములైతే తొలగిపోవును. కాని, విషయములయందలి రాగము (ఆసక్తి) తొలగిపోదు. ఈ స్థితప్రజ్ఞునకు పరమాత్మసాక్షాత్కారము కారణముగా రాగము కూడ మరలిపోవును.

యది అపి, విషయోపలక్షితాని విషయశబ్దవాచ్యాని ఇంద్రియాణి, అథవా విషయాః ఏవ నిరాహారస్య అనాహ్రియమాణవిషయస్య కష్టే తపసి స్థితస్య మూర్ఖస్య అపి వినివర్తంతే దేహినో దేహవతః। రసవర్జం రసో రాగో విషయేషు యః తం వర్జయిత్వా। రసశబ్దో రాగే ప్రసిద్ధః, స్వరసేన ప్రవృత్తో రసికో రసజ్ఞః ఇత్యాదిదర్శనాత్। సః అపి రసో రంజనరూపః సూక్ష్మః అస్య యతేః పరం పరమార్థతత్త్వం బ్రహ్మ దృష్ట్వా ఉపలభ్య అహమ్ ఏవ తదితి వర్తమానస్య నివర్తతే నిర్బీజం విషయవిజ్ఞానం సంపద్యతే ఇతి అర్థః। న అసతి సమ్యగ్దర్శనే రసస్య ఉచ్ఛేదః। తస్మాత్ సమ్యగ్దర్శనాత్మికాయాః ప్రజ్ఞాయాః స్థైర్యం కర్తవ్యమ్ ఇతి అభిప్రాయః।। 59

విషయాః అంటే ఇంద్రియములచే గ్రహించబడే శబ్దాదులు. వాటికి ఉండే దగ్గర సంబంధాన్ని బట్టి ఆ శబ్దమునకు ఇంద్రియములు అని అర్థము చెప్పవచ్చును. లేదా శబ్దాదులు అని కూడా చెప్పుకోవచ్చును. నిరాహారుడు అంటే ఇంద్రియములతో విషయములను స్వీకరించనివాడు. దేహాభిమానియగు ఒకానొక వ్యక్తి మూర్ఖుడే అయినా శరీరక్లేశరూపమైన తపస్సు చేస్తూంటే శబ్దాదివిషయములు మరలి పోవును. కాని, ఆ విషయముల యందుండే ఆసక్తి తొలగిపోదు. రసమనే పదమునకు రాగము, అంటే ఆసక్తి అనే అర్థము ప్రసిద్ధమే. ఎందుకంటే, స్వరసేన - తన యిచ్చచే, అంటే ఆసక్తిచే, ప్రవర్తిల్లినవాడు; రసికుడు, అంటే ఆసక్తి గలవాడు; రసజ్ఞుడు, అంటే భోగములనాస్వాదించుట తెలిసిన వాడు మొదలైన ప్రయోగములు గలవు. అంతఃకరణమునందు సూక్ష్మమైన వాసనారూపంగా ఉండే ఆ రసము (ఆసక్తి) కూడా ఈ యతనశీలుడగు సాధకునకు బ్రహ్మను సాక్షాత్కరించుకున్న తరువాత తొలగిపోవును. యథార్థమైన తత్త్వము (ఆకారము యొక్క ఆరోపము లేని సత్యవస్తువు) పరబ్రహ్మ మాత్రమే. అట్టి సాధకుడు శబ్దాది విషయములను తెలుసుకున్నప్పుడు ఆసక్తిని కలిగించే సూక్ష్మ మైన వాసన కూడా లేకుండా పోతుంది అని అర్థము. పరమాత్మయొక్క సాక్షాత్కారం లేకుండా రాగము సమూలంగా తొలగిపోదు. కావున, యథార్థజ్ఞానము రూపములో ఉండే వివేకప్రజ్ఞను స్థిరము చేసుకోవాలి అని అభిప్రాయము.

అవతారిక : సమ్యగ్దర్శనలక్షణప్రజ్ఞా స్థైర్యం చికీర్షతా ఆదౌ ఇంద్రియాణి స్వవశే స్థాపయితవ్యాని। యస్మాత్ తదనవస్థాపనే దోషమ్ ఆహ ---

యథార్థజ్ఞానము (ఆత్మానాత్మవివేకము) అనే రూపములో ఉండే ప్రజ్ఞయందు స్థిరత్వమును (స్థితప్రజ్ఞుడు కావాలని) కోరే సాధకుడు ముమ్ముందుగా ఇంద్రియములను తన వశములో నిలబెట్టుకొనవలెను. ఎందుకంటే, వాటిని నిగ్రహించని స్థితియందు దోషము ఉన్నదని భగవానుడు చెప్పుచున్నాడు ---

యతతో హ్యపి కౌంతేయ పురుషస్య విపశ్చితః ।
ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభం మనః ।। 60

ఓ కుంతీపుత్రా! ఏలయన, మానవుడు వివేకజ్ఞానము గలవాడై ప్రయత్నము చేయుచుండవచ్చును. అయిననూ, కలచివేసే స్వభావము గల ఇంద్రియములు వాని మనస్సును బలాత్కారముగా లాగివేయును.

యతతః ప్రయత్నం కుర్వతః **అపి హి యస్మాత్ కౌంతేయ పురుషస్య విపశ్చితో** మేధావినః అపి ఇతి వ్యవహితేన సంబంధః। **ఇంద్రియాణి ప్రమాథీని** ప్రమథనశీలాని విషయాభిముఖం హి పురుషం విక్షోభయంతి ఆకులీకుర్వంతి। ఆకులీకృత్య చ **హరంతి ప్రసభం** ప్రసహ్య ప్రకాశమ్ ఏవ పశ్యతో వివేకవిజ్ఞానయుక్తం మనః।। 60

ఓ కుంతీపుత్రా! హి - ఏలయనగా, ప్రయత్నమును చేయుచున్నవాడే అయినా, మేధ (వివేకజ్ఞానము) గలవాడే అయినా --. పురుషస్య మనః, వ్యక్తియొక్క మనస్సును అని, దూరముగా ఉన్న పదములను కలిపి అన్వయించుకోవాలి. ఇంద్రియములు కలచివేసే స్వభావము గలవి. ఎందుకంటే, ఇంద్రియభోగముల వైపు మొగ్గు చూపే వ్యక్తిని అవి క్షోభిల్లజేసి కలచివేయును. కలచివేయుటయే గాక అవి వివేకజ్ఞానముతో కూడిన మనస్సును కూడ బలాత్కారముగా స్పష్టముగా తెలుస్తూ ఉండగానే (భోగములలోనికి) లాగివేయును.

అవతారిక : యత ఏవం తస్మాత్ ---

ఈ విధముగా ఇంద్రియములు సాధకుని లాగివేసేవి గనుక ---

తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః ।
వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ।। 61

వాటినన్నింటినీ నియమించి ఏకాగ్రచిత్తుడై నేనే పరమలక్ష్యముగా గలవాడై స్థిరముగా నుండవలెను. ఎందుకంటే, ఎవనికి ఇంద్రియములు వశములో ఉండునో, అట్టి వాని ప్రజ్ఞ ప్రతిష్ఠితమైనది (ఆతడు స్థితప్రజ్ఞుడు).

తాని సర్వాణి సంయమ్య సంయమనం వశీకరణం కృత్వా **యుక్తః** సమాహితః సన్ **ఆసీత మత్పరః** అహం వాసుదేవః సర్వప్రత్యగాత్మా పరో యస్య సః మత్పరః। న అన్యః అహం తస్మాద్ ఇతి ఆసీత ఇతి అర్థః। ఏవమ్ ఆసీనస్య యతేః **వశే హి యస్య ఇంద్రియాణి** వర్తంతే అభ్యాసబలాత్ **తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా**।। 61

ఆ ఇంద్రియములనన్నింటినీ సంయమము చేసి --. సంయమమనగా వశములో పెట్టుకొనుట. ఆ విధముగా చేసి సమాహిత (జాగరూకమైన, అంతర్ముఖమైన) చిత్తము గలవాడై స్థిరుడు కావలెను. మత్పరః అంటే, నేను వాసుదేవుడను, అనగా సకలజగత్తుయొక్క సత్త మరియు స్ఫూర్తి నేనే. నేను సకలప్రాణులలోని అంతరతమమగు ఆత్మచైతన్యమును. అట్టి నేను పరమలక్ష్యము ఎవనికో వాడు. నేను వానికంటె ఇతరుడను కాను అని స్థిరుడు (నిశ్చితుడు) కావలెనని యర్థము. ఏలయనగా, ఈ విధముగా నాయందు స్థిరుడైన యతనశీలుడగు ఏ సాధకునకు అభ్యాసముయొక్క బలము వలన ఇంద్రియములు వశములోనుండునో, వానియొక్క వివేకప్రజ్ఞ స్థిరమై నిలుచును.

అవతారిక : అథ ఇదానీం పరాభవిష్యతః స్సర్వానర్థమూలమ్ ఇదమ్ ఉచ్యతే --

మోక్షోపాయమును గురించి చెప్పిన తరువాత యిప్పుడు పతనము కాబోయే వ్యక్తికి సకలములైన అనర్థములకు ఏది మూలమో దానిని గురించి భగవానుడు చెప్పుచున్నాడు ---

ధ్యాయతో విషయాన్ పుంసస్సంగస్తేషూపజాయతే ।
సంగాత్సంజాయతే కామః కామాత్క్రోధోఽభిజాయతే ।। 62

ఇంద్రియభోగములను గురించి ఏకాగ్రంగా చింతన చేసే వ్యక్తికి వాటియందు ఆసక్తి ఉత్పన్నమగును. ఆసక్తినుండి కామన, కామననుండి క్రోధము పుట్టును.

ధ్యాయతః చింతయతో విషయాన్ శబ్దాదివిషయవిశేషాన్ ఆలోచయతః పుంసః పురుషస్య సంగః ఆసక్తిః ప్రీతిః తేషు విషయేషు ఉపజాయతే। సంగాత్ ప్రీతేః సంజాయతే సముత్పద్యతే కామః తృష్ణా। కామాత్ కుతశ్చిత్ ప్రతిహతాత్ క్రోధః అభిజాయతే।। 62

శబ్దము, స్పర్శ మొదలైన ఆయా ఇంద్రియభోగములను గురించి ధ్యానిస్తూ, అంటే ఆలోచిస్తూ, ఉండే వ్యక్తికి సంగము, ఆసక్తి, అంటే ఆ విషయభోగములయందు ప్రీతి, ఉదయించును. సంగమునుండి, అంటే ప్రీతినుండి, కామన, అంటే తృష్ణ, ఉదయించును. కామన ఏదేని కారణము వలన భగ్నమైనప్పుడు క్రోధము పుట్టుకు వచ్చును.

క్రోధాద్భవతి సమ్మోహస్సమ్మోహాత్స్మృతివిభ్రమః ।
స్మృతిభ్రంశాద్బుద్ధినాశో బుద్ధినాశాత్ప్రణశ్యతి ।। 63

క్రోధమునుండి సమ్మోహము (మూఢభావము), సమ్మోహమునుండి స్మృతి భ్రష్టమగుట, స్మృతి భ్రష్టమగుట నుండి బుద్ధియొక్క వినాశము కలుగును. బుద్ధినాశము వలన వ్యక్తి వినాశము (పతనము) ను పొందును.

క్రోధాద్భవతి సమ్మోహః అవివేకః కార్యాకార్యవిషయః। క్రుద్ధో హి సమ్మూఢః సన్ గురుమపి ఆక్రోశతి। సమ్మోహాత్ స్మృతివిభ్రమః శాస్త్రాచార్యోపదేశాహిత సంస్కారజనితాయాః స్మృతేః స్యాద్ విభ్రమో భ్రంశః స్మృత్యుత్పత్తినిమిత్తప్రాప్తా అనుత్పత్తిః। తతః స్మృతిభ్రంశాద్ బుద్ధేః నాశః। కార్యాకార్యవిషయవివేకాయోగ్యతా అంతఃకరణస్య బుద్ధేః నాశః ఉచ్యతే। బుద్ధినాశాత్ ప్రణశ్యతి। తావద్ ఏవ హి పురుషో యావద్ అంతఃకరణం తదీయం కార్యాకార్యవిషయవివేకయోగ్యమ్। తదయోగ్యత్వే నష్టః ఏవ పురుషో భవతి। అతః తస్య అంతఃకరణస్య బుద్ధేః నాశాత్ ప్రణశ్యతి పురుషార్థాయోగ్యో భవతి ఇతి అర్థః।। 63

క్రోధమునుండి సమ్మోహము కలుగును. చేయదగిన పని, చేయకూడని పని అనువాటికి చెందిన వివేకము లేకుండుట సమ్మోహమనబడును. ఎందుకంటే, క్రోధము వచ్చినవాడు అట్టి వివేకమును కోల్పోయినవాడై గురువును కూడ నిందించును. సమ్మోహము వలన స్మృతి భ్రష్టమగును. ఆచార్యుని శాస్త్రముయొక్క ఉపదేశము వ్యక్తి బుద్ధియందు సంస్కారమును కలిగించును. స్మృతిరూపముగా ఉండే ఆ సంస్కారము భ్రష్టమగును, అంటే స్మృతి కలుగుటకు నిమిత్తమయ్యే పరిస్థితి వచ్చిననూ, స్మృతి ఉదయించదు. ఆ విధముగా స్మృతి భ్రష్టమగుట వలన బుద్ధి నష్టమగును. అంతఃకరణము చేయదగిన పనులు, చేయకూడని పనులకు చెందిన వివేకమునకు యోగ్యము కాకుండుటయే బుద్ధినాశమనబడును. బుద్ధినాశము వలన వ్యక్తి నశించును. ఎందుకంటే, ఎంతవరకైతే వ్యక్తియొక్క అంతఃకరణము చేయదగిన పనులు, చేయకూడని పనులకు చెందిన వివేకమునకు యోగ్యముగా నుండునో, అంతవరకు మాత్రమే మనిషి మనిషిగా ఉండును. ఆ యోగ్యతను కోల్పోయినచో, మనిషి తానే నశించినవాడగును (పశువువంటివాడగును). కావున, బుద్ధియొక్క నాశమువలన వ్యక్తి వినష్టుడగును, అంటే పురుషార్థము (మోక్షము) నకు అయోగ్యుడగునని యర్థము.

అవతారిక : సర్వానర్థస్య మూలమ్ ఉక్తం విషయాభిధ్యానమ్। అథ ఇదానీం మోక్షకారణమ్ ఇదమ్ ఉచ్యతే ---

ఇంద్రియభోగములను గురించి చింతించుటయే సకలములైన అనర్థములకు మూలమని చెప్పబడినది. అనర్థము గురించి చెప్పిన తరువాత ఇప్పుడు మోక్షమునకు కారణము ఇది (ప్రసాదము) చెప్పబడుచున్నది ---

రాగద్వేషవియుక్తైస్తు విషయానింద్రియైశ్చరన్ ।
ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాదమధిగచ్ఛతి ।। 64

దీనికి భిన్నముగా రాగద్వేషములు లేకుండా తనకు వశములై ఉండే ఇంద్రియములతో శబ్దాది విషయములను సేవిస్తున్న సాధకుని మనస్సు ఆతని అధీనములోనుండును. ఆతడు మనఃప్రసన్నతను పొందును.

రాగద్వేషవియుక్తైః రాగః చ ద్వేషః చ రాగద్వేషౌ। తత్పురస్సరా హి ఇంద్రియాణాం ప్రవృత్తిః స్వాభావికీ। తత్ర యో ముముక్షుః భవతి సః తాభ్యాం వియుక్తైః శ్రోత్రాదిభిః **ఇంద్రియైః విషయాన్ అవర్జనీయాన్ చరన్** ఉపలభమానః **ఆత్మవశ్యైః** ఆత్మనో వశ్యాని వశీభూతాని తైః ఆత్మవశ్యైః **విధేయాత్మా** ఇచ్ఛాతో విధేయః ఆత్మా ఆంతఃకరణం యస్య సః అయం **ప్రసాదమ్ అధిగచ్ఛతి**। ప్రసాదః ప్రసన్నతా స్వాస్థ్యమ్।। 64

రాగము (ఆసక్తి), ద్వేషము అనే రెండు జంటగా ఉంటాయి. ఎందుకంటే, ఇంద్రియములు సహజంగా ఆ రెండింటినీ ముందిడుకొనియే ప్రవర్తిల్లుతాయి. అది యట్లుండ, ఎవడైతే మోక్షమును కోరువాడగునో ఆతడు ఆ రాగద్వేషములు లేని చెవి మొదలైన ఇంద్రియములతో శబ్దాది విషయములను -- విడిచి పెట్ట దగినవాటిని కాకుండా -- సేవిస్తున్నవాడై --. ఆ ఇంద్రియములైనా ఆతనికి తన వశములో ఉంటాయి. ఆతడు తన అంతఃకరణమును గూడా తన యిచ్ఛచే నియమించుకొనును. అట్టి ఈ స్థితప్రజ్ఞుడైన సాధకుడు ప్రసాదమును పొందును. ప్రసాదమనగా మనస్సు ప్రసన్నమై తన స్వరూపమునందు విలీనమై ఉండుటయే.

అవతారిక : ప్రసాదే సతి కిం స్యాత్? ఇతి ఉచ్యతే ---

ప్రసాదము లభించినచో ఏమగును? అన్నచో, ఉత్తరమీయబడుచున్నది ---

ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోపజాయతే ।
ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతే ।। 65

వీనికి ప్రసాదము లభించగా సకలదుఃఖములు దూరమగును. ఏలయనగా, ప్రసన్నమైన మనస్సు గలవానికి బుద్ధి శీఘ్రముగా అంతటా ఆత్మస్వరూపముగా నిశ్చలమగును.

ప్రసాదే సర్వదుఃఖానాం ఆధ్యాత్మికాదీనాం **హానిః** వినాశః **అస్య** యతేః **ఉపజాయతే**। కిం చ **ప్రసన్నచేతసః** స్వస్థాంతఃకరణస్య **హి** యస్మాత్ **ఆశు** శీఘ్రం **బుద్ధిః పర్యవతిష్ఠతే** ఆకాశమ్ ఇవ పరి సమంతాద్ అవతిష్ఠతే ఆత్మస్వరూపేణ ఏవ నిశ్చలీభవతి ఇతి అర్థః। ఏవం ప్రసన్నచేతసః అవస్థితబుద్ధేః కృతకృత్యతా యతః తస్మాద్ రాగద్వేషవియుక్తైః ఇంద్రియైః శాస్త్రావిరుద్ధేషు అవర్జనీయేషు యుక్తః సమాచరేద్ ఇతి వాక్యార్థః।। 65

అంతఃకరణము ప్రసన్నము కాగా ఆధ్యాత్మిక-ఆధిభౌతిక-ఆధిదైవికములనే సకలదుఃఖముల వినాశము యతనశీలుడగు ఈ సాధకునకు (ఈ జ్ఞానికి) కలుగును. ఏలయనగా, స్వస్థమైన (రాగాదిజ్వరము తొలగి) మనస్సు (సంశయాత్మకము) కలిగి స్వరూపమునందు స్థిరమైన అంతఃకరణము గలవాని బుద్ధి (నిశ్చయస్వభావము) ఆకాశము వలె అన్ని వైపులనుండియు స్థిరమగును, అంటే తన స్వరూపము (శుద్ధచైతన్యము) గానే నిశ్చలమగునని యర్థము. ఇది దుఃఖహానికంటె అధికమైన ప్రయోజనము. ఈ విధముగా మనస్సు (సంశయాత్మకము) ప్రసన్నమై బుద్ధి (నిశ్చయాత్మకము) స్వస్వరూపమునందు పరినిష్ఠితమైనవాడు కృతకృత్యుడే. కావున, యోగి (సాధకుడు) వేదమునకు విరుద్ధము కానట్టియు, నిషిద్ధములు కాని శబ్దాది విషయములయందు రాగద్వేషములు లేని ఇంద్రియములతో ప్రవర్తిల్లవలెనని ఈ ప్రకరణము (62-65) నకు తాత్పర్యము.

అవతారిక : సా ఇయం ప్రసన్నతా స్తూయతే ---

ఆ ఈ ప్రసన్నత స్తుతించబడుచున్నది ---

నాస్తి బుద్ధిరయుక్తస్య న చాయుక్తస్య భావనా ।
న చాభావయతశ్శాంతిరశాంతస్య కుతస్సుఖమ్ ।। 66

చిత్తసమాధానము లేనివానికి ఆత్మస్వరూపమునకు చెందిన జ్ఞానము ఉండదు. చిత్తసమాధానము లేనివానికి ఆత్మజ్ఞానమునందు భావన (తీవ్రమగు ఇచ్ఛ) ఉండదు. ఆత్మజ్ఞానమునందు తీవ్రమైన ఇచ్ఛ లేనివానికి మనశ్శాంతి ఉండదు. మనశ్శాంతి లేనివానికి సుఖమెక్కడిది? (సుఖము లేదు).

న అస్తి న విద్యతే న భవతి ఇతి అర్థః। బుద్ధిః ఆత్మస్వరూపవిషయా **అయుక్తస్య** అసమాహితాంతఃకరణస్య। న చ అస్తి **అయుక్తస్య భావనా** ఆత్మజ్ఞానాభినివేశః। తథా న చ అస్తి **అభావయతః** ఆత్మజ్ఞానాభినివేశమ్ అకుర్వతః **శాంతిః** ఉపశమః। **అశాంతస్య కుతః సుఖమ్?** ఇంద్రియాణాం హి విషయ సేవాతృష్ణాతో నివృత్తిః యా తత్ సుఖమ్। న విషయవిషయా తృష్ణా। దుఃఖమ్ ఏవ హి సా। న తృష్ణాయాం సత్యాం సుఖస్య గంధమాత్రమపి ఉపపద్యతే ఇతి అర్థః।। 66

నాస్తి, అంటే లేదు, అంటే కలుగదు అని యర్థము. చిత్తసమాధానము (స్థైర్యము) లేనివాడు అయుక్తుడు. వానికి ఆత్మస్వరూపమునకు చెందిన జ్ఞానము కలుగదు. అయుక్తునకు ఆత్మజ్ఞానమునందు చొరవ (ప్రేమ) కూడ ఉండదు. ఆత్మజ్ఞానమునందు శ్రద్ధను చేయనివానికి శాంతి (ఇంద్రియనిగ్రహము) ఉండదు. శాంతి లేనివానికి సుఖమెక్కడిది? ఎందుకంటే, ఇంద్రియములను విషయభోగముల సేవయందలి తృష్ణనుండి వెనుకకు మరల్చుట యేది గలదో, అదియే సుఖము. అంతేగాని, ఇంద్రియభోగములకు చెందిన తృష్ణ సుఖము కాదు. అది నిశ్చయముగా దుఃఖమే. అట్టి తృష్ణ ఉంటూండగా, సుఖముయొక్క లేశమైననూ సంభవము కాదని యర్థము.

అవతారిక : అయుక్తస్య కస్మాద్ బుద్ధిః న అస్తి? ఇతి ఉచ్యతే ---

చిత్తస్థైర్యము లేనివానికి ఆత్మ(వివేక)జ్ఞానము ఏల కలుగదు? అన్నచో, ఉత్తరమీయబడుచున్నది ---

ఇంద్రియాణాం హి చరతాం యన్మనోఽనువిధీయతే ।
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావమివాంభసి ।। 67

ఏలయనగా, ఇంద్రియములు తమ తమ విషయములయందు ప్రవర్తిల్లుచుండగా, వాటి వెనుక ఏ మనస్సు ప్రవర్తిల్లునో, ఆ మనస్సు వీని వివేకప్రజ్ఞను, నీటియందలి నావను గాలి వలె, నశింపజేయును.

ఇంద్రియాణాం హి యస్మాత్ **చరతాం** స్వస్వవిషయేషు ప్రవర్తమానానాం **యత్ మనః అనువిధీయతే** అనుప్రవర్తతే **తద్** ఇంద్రియవిషయవికల్పనే ప్రవృత్తం మనః **అస్య** యతేః **హరతి ప్రజ్ఞాం** ఆత్మానాత్మవివేకజాం నాశయతి। కథమ్? **వాయుః నావమ్ ఇవ అంభసి** ఉదకే జిగమిషతాం మార్గాద్ ఉద్ధృత్య ఉన్మార్గే యథా వాయుః నావం ప్రవర్తయతి ఏవమ్ ఆత్మవిషయాం ప్రజ్ఞాం హృత్వా మనో విషయవిషయాం కరోతి।। 67

హి - ఏలయనగా --. ఇంద్రియములు తమ తమ విషయముల యందు ప్రవర్తిల్లుచుండగా, వాటి వెనుక ఏ మనస్సైతే ప్రవర్తిల్లునో, ఇంద్రియభోగములను గురించి చింతనము చేస్తూ ఉండే ఆ మనస్సు ఈ యతనశీలుడగు సాధకునకు ఆత్మానాత్మవివేకము నుండి పుట్టిన అంతఃప్రజ్ఞను అపహరించును (నశింపజేయును). ఏ విధముగా? ఏ విధముగానైతే గాలి నీటిపై ప్రయాణము చేయగోరు వారల నావను మార్గమునుండి తప్పించి తప్పు మార్గమునందు లాగివేయునో, ఇదే విధముగా మనస్సు ఆత్మస్వరూపమునకు చెందిన ప్రజ్ఞను అపహరించి దాని స్థానములో ఇంద్రియభోగములకు చెందిన తెలివితేటలను నింపును.

అవతారిక : యతతో హ్యపి (60) ఇతి ఉపన్యస్తస్య అర్థస్య అనేకధా ఉపపత్తిమ్ ఉక్త్వా తం చ అర్థమ్ ఉపపాద్య ఉపసంహరతి ---

యతతో హ్యపి అనే శ్లోకములో ప్రతిపాదించబడిన విషయము (ఇంద్రియములు బలీయమైనవి, అవి విషయములయందు ప్రవర్తిల్లుట చాలా దోషములతో కూడియున్నది) ను అనేకవిధములుగా యుక్తులను చెప్పి ఆ విషయమును సమర్థించి భగవానుడు ఇప్పుడా విషయమును ఉపసంహరించుచున్నాడు --

తస్మాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః ।
ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ।। 68

గొప్ప బాహువులు గల ఓ అర్జునా! కావున, ఎవని ఇంద్రియములైతే ఇంద్రియముల విషయములైన శబ్దాదులనుండి అన్ని ప్రకారములుగా నిగ్రహించబడినవో, వాని వివేకప్రజ్ఞ సుస్థిరమగును.

ఇంద్రియాణాం ప్రవృత్తౌ దోషః ఉపపాదితో యస్మాత్ తస్మాద్ యస్య యతేః హే **మహాబాహో** నిగృహీతాని సర్వశః సర్వప్రకారైః మానసాదిభేదైః **ఇంద్రియాణి** ఇంద్రియార్థేభ్యః శబ్దాదిభ్యః **తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా**।। 68

ఇంద్రియముల ప్రవృత్తియందలి దోషము ప్రతిపాదించబడినది. గొప్ప బాహువులు గల ఓ అర్జునా! కావున, యతనశీలుడైన ఏ సాధకునకైతే ఇంద్రియములు అన్ని ప్రకారములుగా -- అంటే తమకు కారణమైన మనస్సుతో సహా -- ఇంద్రియములకు విషయములైన శబ్దస్పర్శాదులనుండి నిగ్రహించబడినవో, అట్టివాడు స్థితప్రజ్ఞుడు.

అవతారిక : యః అయం లౌకికో వైదికశ్చ వ్యవహారః సః ఉత్పన్నవివేకజ్ఞానస్య స్థితప్రజ్ఞస్య అవిద్యాకార్యత్వాద్ అవిద్యానివృత్తౌ నివర్తతే। అవిద్యాయాః చ విద్యావిరోధాత్ నివృత్తిః ఇతి ఏతమ్ అర్థం స్ఫుటీకుర్వన్ ఆహ --

ఈ లౌకికవ్యవహారము (ధనమును సంపాదించి భోగముల ననుభవించుట), వైదికవ్యవహారము (పుణ్యమును సంపాదించి భోగములననుభవించుట) యేది గలదో అది, వివేకజ్ఞానము ఉదయించిన స్థితప్రజ్ఞునకు తొలగిపోవును. ఎందుకంటే, ఈ వ్యవహారము అవిద్యనుండి పుట్టినది గనుక, అవిద్యతోపాటుగా తొలగిపోవును. ఆత్మజ్ఞానము వలన దానికి విరోధియగు అవిద్య తొలగిపోవును. ఈ విషయమును స్పష్టము చేయువాడై భగవానుడిట్లు చెప్పుచున్నాడు ---

యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ ।
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః ।। 69

ఏదైతే సకలప్రాణులకు రాత్రియో, జితేంద్రియుడగు యోగి దానియందు తెలివిగానుండును. దేనియందైతే ప్రాణులు తెలివిగానుండునో, పరమార్థదర్శియగు మునికి అది రాత్రి.

యా నిశా రాత్రిః సర్వపదార్థానామ్ అవివేకకారీ తమః స్వభావత్వాత్ సర్వేషాం భూతానాం **సర్వభూతానామ్**। కిం తత్? పరమార్థతత్త్వం స్థితప్రజ్ఞస్య విషయః। యథా నక్తంచరాణామ్ అహః ఏవ సద్ అన్యేషాం నిశా భవతి, తద్వత్ నక్తంచర స్థానీయానామ్ అజ్ఞానాం సర్వభూతానాం నిశా ఇవ నిశా పరమార్థతత్త్వమ్ అగోచరత్వాద్ అతద్బుద్ధీనామ్। **తస్యాం** పరమార్థ తత్త్వలక్షణాయామ్ అజ్ఞాననిద్రాయాః ప్రబుద్ధో **జాగర్తి సంయమీ** సంయమవాన్ జితేంద్రియో యోగీ ఇతి అర్థః।।

యస్యాం గ్రాహ్యగ్రాహకభేదలక్షణాయామ్ అవిద్యానిశాయాం ప్రసుప్తాని ఏవ **భూతాని**

చీకటియే స్వభావముగా కలిగి, సకలపదార్థములు ఒకదాని నుండి మరియొకటి తేడాగా తెలియకుండా చేసేది రాత్రి. సకల ప్రాణులకు అది రాత్రియే. అది యేది? స్థితప్రజ్ఞునకు బాగా తెలుస్తూ ఉండే పరమార్థమైన ఆత్మతత్త్వము. అది ఇతర ప్రాణులకు పగలే అయినా, రాత్రి సంచరించే ప్రాణులకు మాత్రము రాత్రి అగును. అదే విధంగా, దృష్టాంతంలోని నిశాచరులతో పోల్చదగిన అజ్ఞానులైన సకలప్రాణులకు పరమార్థమైన ఆత్మతత్త్వము రాత్రివంటి రాత్రి. ఎందుకంటే, ఆ వివేకప్రజ్ఞ లేనివారలకు ఆత్మతత్త్వము గోచరించదు. అజ్ఞానమనే నిద్రనుండి మేల్కాంచిన సంయమి -- అంటే, సంయమము గలవాడు, అంటే ఇంద్రియములను జయించిన యోగి (జ్ఞాని) -- ఆ పరమార్థమైన ఆత్మతత్త్వము విషయములో జాగరూకుడై ఉండును.

తెలియబడేది-తెలియువాడు అనే భేదము రూపముగా గల అజ్ఞానమే రాత్రి. దానియందు ప్రాణులు గాఢముగా నిద్రిస్తూ ఉంటాయి. అయినా, ఆ ప్రాణులు తెలివిగా ఉన్నారు అని

జాగ్రతి ఇతి ఉచ్యతే, యస్యాం నిశాయాం ప్రసుప్తాః ఇవ స్వప్నదృశః సా నిశా అవిద్యారూపత్వాత్ పరమార్థతత్త్వం పశ్యతో మునేః। అతః కర్మాణి అవిద్యావస్థాయామ్ ఏవ చోద్యంతే న విద్యావస్థాయామ్। విద్యాయాం హి సత్యామ్ ఉదితే సవితరి శార్వరమ్ ఇవ తమః ప్రణాశమ్ ఉపగచ్ఛతి అవిద్యా। ప్రాగ్ విద్యోత్పత్తేః అవిద్యా ప్రమాణబుద్ధ్యా గృహ్యమాణా క్రియాకారకఫలభేదరూపా సతీ సర్వకర్మ హేతుత్వం ప్రతిపద్యతే। న అప్రమాణబుద్ధ్యా గృహ్యమాణాయాః కర్మ హేతుత్వోపపత్తిః। ప్రమాణభూతేన వేదేన మమ చోదితం కర్తవ్యం కర్మ ఇతి హి కర్మణి కర్తా ప్రవర్తతే న అవిద్యామాత్రమ్ ఇదం సర్వం నిశా ఇవ ఇతి। యస్య పునః నిశా ఇవ అవిద్యామాత్రమ్ ఇదం సర్వం భేదజాతమ్ ఇతి జ్ఞానం తస్య ఆత్మజ్ఞస్య సర్వకర్మసన్న్యాసే ఏవ అధికారో న ప్రవృత్తౌ। తథా చ దర్శయిష్యతి -- తద్బుద్ధయస్తదాత్మానః (5-17) ఇత్యాదినా జ్ఞాననిష్ఠాయామ్ ఏవ తస్య అధికారమ్।।

పూర్వపక్షము : తత్ర అపి ప్రవర్తకప్రమాణాభావే ప్రవృత్త్యనుపపత్తిః ఇతి చేత్ న।।

సిద్ధాంతము : (సంగ్రహము) స్వాత్మవిషయత్వాద్ ఆత్మజ్ఞానస్య। (వివరణము) న హి ఆత్మనః స్వాత్మని ప్రవర్తకప్రమాణాపేక్షతా ఆత్మత్వాద్ ఏవ, తదంతత్వాత్ చ సర్వప్రమాణానాం ప్రమాణత్వస్య। న హి ఆత్మస్వరూపాధిగమే సతి పునః ప్రమాణప్రమేయవ్యవహారః సంభవతి। ప్రమాతృత్వం హి ఆత్మనో నివర్తయతి అంత్యం ప్రమాణమ్। నివర్తయద్ ఏవ చ అప్రమాణీభవతి స్వప్నకాలప్రమాణమ్ ఇవ

వ్యవహారము. ఏ (అజ్ఞానమనే) రాత్రియందు జనులు నిద్రిస్తూ కలలను కంటున్నారో, అది (భేదముతో నిండిన లోకవ్యవహారము) పరమార్థమైన ఆత్మతత్త్వమునరయుచున్న మననశీలుడగు యోగికి రాత్రి. ఎందుకంటే, ఆ లోకవ్యవహారము అజ్ఞానరూపము. కావున, కర్మలు అజ్ఞానావస్థయందు మాత్రమే విధించబడుతున్నాయి, జ్ఞానావస్థయందు కాదు. ఎందుకంటే, జ్ఞానము ఉదయించగా, సూర్యుడు ఉదయించినప్పుడు రాత్రికి చెందిన చీకటి వలె, అజ్ఞానము వినాశమును పొందును. జ్ఞానము కలుగుటకు ముందు క్రియలు-కారకములు (కర్త, కరణము మొదలైనవి)-ఫలము (స్వర్గాదులు) ఇత్యాది భేదమే రూపముగా గల అజ్ఞానము ప్రమాణబుద్ధితో స్వీకరించబడినదై సకలకర్మలకు కారణమగుచున్నది. ప్రమాణమనే బుద్ధితో అజ్ఞానమును స్వీకరించనిచో, అది కర్మలకు కారణమగుట సంభవము కాదు. ఎందుకంటే, ప్రమాణమైయున్న వేదము నాకు విధించినది, కర్మ చేయదగినది అని తలపోస్తూ కర్త కర్మయందు ప్రవర్తిస్తాడు. ఇదంతా కేవలము రాత్రివలె అజ్ఞానము మాత్రమే అని తెలియు వాడు (కర్త-భోక్తయై) కర్మలయందు ప్రవర్తిల్లడు గదా! ఈ భేదములు సర్వము కేవలము రాత్రివలె అజ్ఞానము మాత్రమే అనే జ్ఞానము ఎవనికి కలిగినదో, అట్టి ఆత్మజ్ఞానికి యోగ్యత సర్వ కర్మలను సన్న్యసించుటయందు మాత్రమే గాని, కర్మలను (కర్తయై) చేయుటయందు కాదు. ఇదే విషయమును భగవానుడు -- ఆ పరమాత్మయందే బుద్ధిని నిలుపువారు, ఆ పరమాత్మయే తమ స్వరూపముగా గలవారు -- అని చెప్పి, ఆతనికి జ్ఞాననిష్ఠయందు మాత్రమే అధికారమని నిరూపించబోతున్నాడు.

ఆ జ్ఞాననిష్ఠయందైననూ ప్రవర్తిల్లజేసే ప్రమాణము లేనప్పుడు ప్రవర్తిల్లుట సంభవము కాదన్నచో, అది సరిగాదు.

ఎందుకంటే, ఆత్మజ్ఞానము తన స్వరూపమునకు చెందినది. తనకు తన స్వరూపము విషయములో ప్రవర్తిల్లజేసే ప్రమాణము యొక్క అపేక్ష ఉండదు. ఎందుకంటే, ఆత్మ అంటే తానే గనుక. పైగా, ప్రమాణములన్నింటియొక్క ప్రమాణత్వము ఆత్మయందే పర్యవసానాన్ని చెందుతుంది. ఎందుకంటే, ఆత్మస్వరూపము తెలిసిన పిదప మరల ప్రమాణము-ప్రమేయము (తెలిపేది-తెలియ బడేది) అనే వ్యవహారము సంభవము కాదు. ఏలయనగా, అంతిమ ప్రమాణమైన శాస్త్రము ఆత్మయందలి ప్రమాతృత్వమును తొలగించివేయును (అద్వయ-ఆత్మ ప్రమాత కాదు). తెలివి వచ్చిన తరువాత స్వప్నకాలమునందలి ప్రమాణము ప్రమాణమే కాకుండా పోతుంది. అదే విధంగా, ఆత్మయందలి ప్రమాతృత్వమును తొలగించివేసే శాస్త్రప్రమాణము (ఆత్మజ్ఞానానంతరము) తాను

ప్రబోధే। లోకే చ వస్త్వధిగమే ప్రవృత్తిహేతుత్వాదర్శనాత్ ప్రమాణస్య। తస్మాద్ అనాత్మవిదః కర్మణి అధికారః ఇతి సిద్ధమ్।। 69

కూడా ప్రమాణం కాకుండా పోతుంది. ఎందుకంటే, లోకమునందు కూడా వస్తువు తెలిసిన తరువాత ప్రమాణము ప్రమాత ప్రవర్తిల్లుటకు హేతువు కాకుండుట అనుభవములో ఉన్న విషయమే (ఘటము కనబడిన పిదప కన్ను జ్ఞాతను ఘట దర్శనమునందు ప్రవర్తిల్ల జేయదు గదా!) కావున, ఆత్మజ్ఞానము లేనివానికి కర్మయందు అధికారము అని సిద్ధించినది.

అవతారిక : విదుషః త్యక్తైషణస్య స్థితప్రజ్ఞస్య యతేః ఏవ మోక్షప్రాప్తిః న తు అసన్న్యాసినః కామకామినః ఇతి ఏతమ్ అర్థం దృష్టాంతేన ప్రతిపాదయిష్యన్ ఆహ---

స్థితప్రజ్ఞుడంటే కోరికలను విడిచిపెట్టిన ఆత్మజ్ఞాని. అట్టి సర్వసంగపరిత్యాగికి మాత్రమే మోక్షము లభించును; సంగపరిత్యాగము చేయకుండా భోగములను కోరుతూ ఉండేవానికి కాదు. ఈ విషయమును దృష్టాంతము ద్వారా ప్రతిపాదించబోవువాడై భగవానుడు ఇట్లు చెప్పుచున్నాడు ---

ఆపూర్యమాణమచలప్రతిష్ఠం సముద్రమాపః ప్రవిశంతి యద్వత్ ।
తద్వత్కామా యం ప్రవిశంతి సర్వే స శాంతిమాప్నోతి న కామకామీ ।। 70

అన్ని వైపులనుండి నీరు ప్రవహించి నింపుతూ ఉన్నా సముద్రముయొక్క స్థితిలో మార్పు ఉండదు. అదే విధంగా, ఎవనిని అభిముఖముగా కామనలు అన్నీ (వికారమును కలిగించకుండా) ప్రవేశిస్తూ ఉంటాయో, ఆతడు శాంతి (మోక్షము) ని పొందును. భోగములను కోరువాడు మోక్షమును పొందడు.

ఆపూర్యమాణమ్ అద్భిః **అచలప్రతిష్ఠమ్** అచలతయా ప్రతిష్ఠా అవస్థితిః యస్య తమ్ అచలప్రతిష్ఠం **సముద్రమ్ ఆపః** సర్వతో గతాః **ప్రవిశంతి** స్వాత్మస్థమ్ అవిక్రియమ్ ఏవ సంతం **యద్వత్ తద్వత్ కామాః** విషయసన్నిధౌ అపి సర్వతః ఇచ్ఛావిశేషాః **యం** పురుషం సముద్రమ్ ఇవ ఆపః అవికుర్వంతః **ప్రవిశంతి సర్వే** ఆత్మని ఏవ ప్రలీయంతే న స్వాత్మవశం కుర్వంతి। **సః శాంతిం** మోక్షమ్ **ఆప్నోతి న** ఇతరః **కామకామీ** కామ్యంతే ఇతి కామాః విషయాః తాన్ కామయితుం శీలం యస్య సః కామకామీ న ఏవ ప్రాప్నోతి ఇతి అర్థః।।70

జలములతో అన్ని వైపులనుండి నింపబడుచున్నది. కాని, చలనము లేని విధముగా నిలిచి యుండునది సముద్రము. జలములు అన్ని వైపులనుండి సముద్రమును ప్రవేశిస్తాయి. కాని, సముద్రము వికారము లేకుండా తన (గాంభీర్య) స్వరూపమునందు మాత్రమే స్థిరంగా నిలిచి ఉంటుంది. ఈ సముద్రమెట్లో అదే విధముగా, భోగ్యవిషయముల సన్నిధియందు కూడా అన్ని వైపుల నుండి ఆయా విశిష్టములైన కోరికలు అన్నీ ఏ వ్యక్తిని, జలములు సముద్రమును వలె, వికారమును కలిగించకుండానే ప్రవేశిస్తాయో, అంటే ఆత్మస్వరూపమునందే విలీనమవుతాయో, అంటే అవి ఆతనిని తమకు వశము చేసుకోలేవో, అట్టివాడు శాంతిని, అంటే మోక్షమును పొందుచున్నాడు. దీనికి భిన్నంగా ఉండేవాడు కామకామి. కోరబడేవి గనుక కామాః అంటే ఇంద్రియభోగములు. వాటిని కోరుతూ ఉండే స్వభావము గలవాడు కామకామి. అట్టివాడు మోక్షమును పొందనే లేడని యర్థము.

అవతారిక : యస్మాద్ ఏవం తస్మాత్ ---

ఈ విధంగా కామకామి మోక్షమును పొందలేడు గనుక ---

విహాయ కామాన్ యస్సర్వాన్ పుమాంశ్చరతి నిస్స్పృహః ।
నిర్మమో నిరహంకారస్స శాంతిమధిగచ్ఛతి ।। 71

ఏ మానవుడైతే సకలములైన కామనలను విడిచిపెట్టి తృష్ణ లేనివాడు, మమకారము లేనివాడు, అహంకారము లేనివాడుగా సంచరించునో, అట్టివాడు శాంతి (మోక్షము) ను పొందును.

విహాయ పరిత్యజ్య **కామాన్ యః** | సర్వసంగపరిత్యాగియగు ఏ మానవుడైతే కామనలనన్నింటిని

సన్న్యాసీ పుమాన్ సర్వాన్ అశేషతః కార్తేన్న్యేన చరతి జీవనమాత్రచేష్టాశేషః పర్యటతి ఇతి అర్థః। నిస్స్పృహః శరీర జీవనమాత్రే అపి నిర్గతా స్పృహా యస్య సః నిస్స్పృహః సన్ నిర్మమః శరీరజీవన మాత్రాక్షిప్తపరిగ్రహే అపి మమ ఇదమ్ ఇతి అభినివేశవర్జితః నిరహంకారః విద్యావత్త్వాది నిమిత్తాత్మసంభావనారహితః ఇతి అర్థః। సః ఏవంభూతః స్థితప్రజ్ఞో బ్రహ్మవిత్ **శాంతిం** సర్వసంసారదుఃఖోపరమలక్షణాం నిర్వాణాఖ్యాం **అధిగచ్ఛతి** ప్రాప్నోతి బ్రహ్మభూతో భవతి ఇతి అర్థః।। 71

నిశ్శేషముగా విడిచిపెట్టి దేహధారణకై చేసే పనులు మాత్రమే మిగిలినవాడై చరించునో, అంటే అంతటా సంచరించునో అని యర్థము. ఆతనికి దేహము జీవించి ఉండాలని కూడా తృష్ణ ఉండదు. ఆ విధంగా ఉంటూ దేహము జీవించుట కొరకు మాత్రమే స్వీకరించబడినవాటియందు కూడా ఇది నాది అనే ఆగ్రహము లేనివాడు. అహంకారము లేనివాడు అంటే విద్యను కలిగియుండుట, విరక్తుడై యుండుట మొదలగువాటి వలన కలిగే తాను గొప్ప అనే భావన లేనివాడు అని యర్థము. ఈ విధంగా జీవించే అట్టి స్థితప్రజ్ఞుడు బ్రహ్మవేత్తయై శాంతిని, అంటే సకలములైన సంసారదుఃఖములు నివృత్తియగుటను, పొందును. దీనికే నిర్వాణము (దుఃఖరాహిత్యము) అని పేరు. అంటే బ్రహ్మస్వరూపుడు (జీవన్ముక్తుడు) అగునని యర్థము.

అవతారిక : సా ఏషా జ్ఞాననిష్ఠా స్తూయతే ---

ఆ (విస్తారముగా పైన వర్ణించబడిన) ఈ (ఈ విధముగా మోక్షమునిచ్చే) జ్ఞాననిష్ఠ స్తుతించబడుచున్నది ---

ఏషా బ్రాహ్మీ స్థితిః పార్థ నైనాం ప్రాప్య విముహ్యతి ।
స్థిత్వాఽస్యామంతకాలేఽపి బ్రహ్మనిర్వాణమృచ్ఛతి ।। 72

ఓ కుంతీపుత్రా! ఇది బ్రాహ్మీస్థితి, అంటే బ్రహ్మనిష్ఠ. దీనిని పొంది (నవాడు) వ్యామోహము (అనాత్మను ఆత్మయని భ్రమించుట) ను పొందుడు. మరణసమయమునందైననూ దీనియందు నిలిచి (నవాడు) పరబ్రహ్మయందు విలీనమగుట (ముక్తి) ను పొందును.

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
సాంఖ్యయోగో నామ ద్వితీయోఽధ్యాయః ।।

ఏషా యథోక్తా బ్రాహ్మీ బ్రహ్మణి భవా ఇయం స్థితిః సర్వం కర్మ సన్న్యస్య బ్రహ్మరూపేణ ఏవ అవస్థానమ్ ఇతి ఏతత్। హే **పార్థ నైనాం స్థితిం ప్రాప్య** లబ్ధ్వా **విముహ్యతి** న మోహం ప్రాప్నోతి। **స్థిత్వా అస్యాం** స్థితౌ బ్రాహ్మ్యాం యథోక్తాయాం **అంతకాలే అపి** అంతే వయసి అపి **బ్రహ్మనిర్వాణం** బ్రహ్మ నిర్వృతిం మోక్షం **ఋచ్ఛతి** గచ్ఛతి। కిము వక్తవ్యం బ్రహ్మచర్యాద్ ఏవ సన్న్యస్య యావజ్జీవం యో బ్రహ్మణి ఏవ అవతిష్ఠతే సః బ్రహ్మనిర్వాణమ్ ఋచ్ఛతి ఇతి? 72

ఈ, అంటే పైన వర్ణించబడిన, బ్రాహ్మీ, అంటే పరబ్రహ్మయందు నిష్ఠను కలిగి ఉండే, స్థితి, అంటే సకలకర్మలను (మనసా) సన్న్యసించి బ్రహ్మరూపుడుగనే స్థిరముగా నుండుట అని యర్థము. ఓ కుంతీపుత్రా! ఈ స్థితిని పొంది వ్యామోహమును పొందడు. దేహము మరణించే సమయమునందైననూ పైన చెప్పబడిన ఈ పరబ్రహ్మయందు నిలిచియుండువాడు పరబ్రహ్మయందు లీనమగుట అనే మోక్షమును పొందును. బ్రహ్మచర్యమునుండియే సన్న్యసించి జీవించి యున్నంత కాలము ఎవడైతే బ్రహ్మనిష్ఠుడై నిలుచునో, అట్టివాడు పరబ్రహ్మయందు లీనమగుట అనే మోక్షమును పొందునని వేరుగా చెప్పవలయునా? (అక్కరలేదు).

శ్రీమద్భగవద్గీతకు శ్రీమచ్ఛంకర భగవత్పాదుల భాష్యమునకు స్వామి తత్త్వవిదానంద సరస్వతి చేసిన తత్త్వప్రకాశిక అనే వివరణాత్మకమగు అనువాదములో రెండవ అధ్యాయము ముగిసినది (2).

* * * * *